వెంటనే దాని ఆకులు రాలి క్రిందపడ్డాయి. అప్పుడు ప్రవక్త (స), "*అల్ హమ్దులిల్లాహ్, సుబ్ హానల్లాహ్, వలా ఇలాహ ఇల్లల్లాహ్, అల్లాహు అక్బర్,*" దాసుని పాపాలను ఈ చెట్టు ఆకులు రాలినట్లు రాల్చి వేస్తాయి అని ప్రవచించారు. (తిర్మిజి' / ఏకోల్లేఖనం)

٢٣١٩ - [ ٢٦ ] ( لم تتم دراسته ) (٧١٧/٢)

وَعَنْ مَكْحُوْلٍ عَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ لِي رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَكْثِرْ مِنْ قَوْلِ: "لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ". فَإِنَّهَا مِنْ كَنْزِ الْجَنَّةِ". قَالَ مَكْحُوْلٌ: فَمَنْ قَالَ : "لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ" وَلَا مَنْجَى مِنَ اللهِ إِلَّا إِلَيْهِ كَشَفَ اللهُ عَنْهُ سَبْعِيْنَ بَابًا مِّنَ الضَّرِّ أَدْنَاهَا الْفَقْرُ. رَوَاهُ التِّرْمِذِيُّ. وَقَالَ: هَذَا حَدِيْثٌ لَيْسَ إِسْنَادُهُ بِمُتَّصِلٍ وَمَكْحُوْلٌ لَمْ يَسْمَعْ عَنْ أَبِيْ هُرَيْرَةَ.

2319. (26) [717-అపరిశోధితం]

మక్'హూల్ (ర), అబూహురైరహ్ (ర) ద్వారా ఉల్లేఖిస్తున్నారు. అబూ హురైరహ్ (ర) కథనం, "ప్రవక్త (స) నాతో ఓ అబూహురైరహ్ నువ్వు అత్యధికంగా '*లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్,*' పఠించు. ఎందుకంటే ఇది స్వర్గంలోని నిధుల్లోని ఒక నిధి," అని అన్నారు. ఉల్లేఖన కర్త మక్'హూల్ (ర) ఇలా అన్నారు, "*లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహి వలా మన్జఅ మినల్లాహి ఇల్లా ఇలైహి,*" అని పలికితే 70 రకాల బాధలను అల్లాహ్ (త) దూరం చేస్తాడు. వీటిలో అన్నిటి కంటే చిన్న బాధ దారిద్ర్యం. (తిర్మిజి')

ఈ 'హదీసు'కు ప్రామాణికత లేదు, ఎందుకంటే మక్'హూల్ అబూ హురైరహ్ నుండి వినలేదు, అని తిర్మిజి' పేర్కొన్నారు.

٢٣٢٠ - [ ٢٧ ] ( لم تتم دراسته ) (٧١٧/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ دَوَاءٌ مِّنْ تِسْعَةٍ وَّتِسْعِيْنَ دَاءً أَيْسَرُهَا الْهَمُّ." رَوَاهُ الْبَيْهَقِيُّ فِي الدَّعْوَاتِ الْكَبِيْرِ

2320. (27) [2/717-అపరిశోధితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "*లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహి,*" 99 వ్యాధులకు చికిత్స. వీటిలో అన్నిటికంటే చిన్నది దుఃఖం, విచారం. అంటే దీన్ని పఠించడం వల్ల 99 వ్యాధులు నయం అవుతాయి. (బైహఖీ-ద'అవాతుల్ కబీర్)

٢٣٢١ - [ ٢٨ ] ( لم تتم دراسته ) (٧١٧/٢)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَلَا أَدُلُّكَ عَلَى كَلِمَةٍ مِنْ تَحْتِ الْعَرْشِ مِنْ كَنْزِ الْجَنَّةِ. "لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ" يَقُوْلُ اللهُ تَعَالَى: أَسْلَمَ عَبْدِيْ وَاسْتَسْلَمَ" . رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ الدَّعْوَاتِ الْكَبِيْرِ.

2321. (28) [2/717-అపరిశోధితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) "దైవ సింహాసనం క్రింద స్వర్గ నిధుల్లోని ఒక వచనాన్ని మీకు తెలుపనా? అని పలికి, అది, '*లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్,*' దాసుల్లోని ఎవరైనా దీన్ని పఠిస్తే, అల్లాహ్ (త) దానికి సమాధానంగా, 'నా దాసుడు నా పట్ల విధేయు డయ్యాడు. ఇంకా అతడు తన సమస్యలన్నిటినీ నాకు అప్పగించాడు,' అని అంటాడు అని ప్రవచించారు." (బైహఖీ - ద'అవాతుల్ కబీర్)

٢٣٢٢ - [ ٢٩ ] ( لم تتم دراسته ) (٧١٨/٢)

وَعَنِ ابْنِ عُمَرَ أَنَّهُ قَالَ: سُبْحَانَ اللهِ هِيَ صَلَاةُ الْخَلَائِقِ وَالْحَمْدُ لِلّٰهِ كَلِمَةُ الشُّكْرِ. وَلَا إِلَهَ إِلَّا اللهُ كَلِمَةُ الْإِخْلَاصِ . وَاللهُ أَكْبَرُ تَمْلَأُ مَا بَيْنَ السَّمَاءِ وَالْأَرْضِ. وَإِذَا قَالَ الْعَبْدُ: لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ. قَالَ اللهُ تَعَالَى: أَسْلَمَ عَبْدِيْ وَاسْتَسْلَمَ. رَوَاهُ رَزِيْنٌ.

2322. (29) [2/718-అపరిశోధితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) ఇలా పలికే వారు, "*సుబ్ హానల్లాహ్,*" పలకటం సృష్టితాలకు ఆరాధన వంటిది. మరియు "*అల్ హమ్దులిల్లాహి*" కృతజ్ఞతా వచనం మరియు "*లా ఇలాహ ఇల్లల్లాహ్*" చిత్తశుద్ధి వచనం. అంటే దాన్ని పలకటం వల్ల నరకం నుండి విముక్తి లభిస్తుంది. మరియు "*అల్లాహు అక్బర్*" పుణ్యం భూమ్యాకాశాల మధ్య ఉన్నవాటిని నింపివేస్తుంది. దాసుడు "*లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్*" అని పలికితే అల్లాహ్ (త) సమాధానంగా, 'నా దాసుడు నాకు విధేయుడయ్యాడు, తన పనంతా నాకు అప్పగించాడు,' అని అంటాడు.' (ర'జీన్)

=====

## ٤- بَابُ الْاِسْتِغْفَارِ وَالتَّوْبَةِ

## 4. పశ్చాత్తాపం చెందటం, క్షమాపణ కోరటం

ఇస్తి'గ్ఫార్, 'గఫ్ర్ నుండి వచ్చింది. అంటే దాచటం, కప్పటం అని అర్థం. దీని నుండే 'గఫ్ఫార్, 'గాఫిర్ వచ్చాయి. ఇవన్నీ అల్లాహ్ గుణ నామాలు. అంటే పాపాలను కప్పిపుచ్చే వాడు. క్షమించేవాడు, ఇస్తి'గ్

ఫార్ అంటే క్షమాపణ వేడు కోవటం, అంటే అపరాధాల నుండి, పాపాల నుండి క్షమాపణ కోరటం, అదేవిధంగా తౌబహ్ అంటే మరలటం, అంటే పాపాల నుండి వెనుతిరగటం, దీని నుండే తవ్వాబ్ వచ్చింది.

ఇది అల్లాహ్ గుణసంపన్నమైన పేరు. అంటే అల్లాహ్ (త) తౌబహ్ స్వీకరించి పాపాలను క్షమిస్తాడు. పాపా త్ములకు తౌబహ్, ఇస్తి'గ్ఫార్ చాలా అవసరం. తౌబహ్ నియమాల్లో పాపాల పట్ల సిగ్గుపడటం, ఇకముందు పాపాలకు పాల్పడనని దృఢ సంకల్పం చేయటం, దాసుల హక్కులను చెల్లించడం తప్పనిసరి. ఒక 'హదీసు'లో ఇలా ఉంది, "తన పాపాలపై పశ్చాత్తాపం చెంద టమే తౌబహ్." (ఇబ్నె హిబ్బాన్, 'హాకిమ్/ తర్'గీబ్).

'అలీ (ర) ఇలా అన్నారు, తౌబహ్‌లో 6 విషయాలు ఉండాలి. 1. పాపాల పట్ల పశ్చాత్తాపం, 2. ఏదైనా విధి తప్పిపోతే దాన్ని చెల్లించాలి, 3. బాధితుని హక్కు చెల్లించాలి, 4. వివాదం జరిగిన వారిని క్షమాపణ కోరాలి, 5. ఇక ముందు పాపాలకు పాల్పడనని దృఢ సంకల్పం కలిగిఉండాలి, 6. దైవారాధనలో ఎల్లప్పుడూ నిమగ్నమై ఉండాలి. పాపాల రుచి చూచినట్లు దైవారాధన రుచి కూడా చూడాలి. (అన్‌వారుల్లు'గాత్)

నవవీ (ర) రియా'దుస్సాలిహీన్‌లో ఇలా పేర్కొన్నారు, "ప్రతి ఒక్క పాపం పట్ల తౌబహ్ చేయాలి. పాపం దైవం మరియు దాసునితో సంబంధం కలిగి ఉంటుంది. దీనికి మూడు షరతులు ఉన్నాయి. 1. పాపాలకు దూరంగా ఉండాలి. వాటిపట్ల పశ్చాత్తాపం చెందాలి. ఇక ముందు చేయనని దృఢనిశ్చయం కలిగి ఉండాలి. ఒకవేళ ఏదైనా పాపపు సంబంధం దాసులతో ఉంటే - ఈ మూడు షరతులతో పాటు మరో షరతు ఉంది, అదేమిటంటే అతని హక్కును చెల్లించాలి, అతన్ని క్షమాపణ కోరాలి.

'గ'జాలీ (ర) ఇ'హ్యాయా ఉల్ 'ఉలూమ్‌లో ఇలా పేర్కొన్నారు, "మూడు విషయాలను తౌబహ్ అంటారు. అయితే ఇవి శిక్షణ ద్వారా లభిస్తాయి. వీటిలో మొద టిది జ్ఞానం. రెండవది పరిస్థితి, మూడవది ఆచరణ. మొదటిది రెండవ దానికి కారణభూత మౌతుంది. రెండవది మూడవ దానికి కారణభూత మౌతుంది. ప్రతి ఒకదాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి. పాపాల నష్టం చాలా ప్రమాదకరమైనది. ఈ పాపమే వ్యక్తికీ అతని ప్రియమైన వారికి మధ్య తెరగా ఏర్పడుతుంది. ఈ విషయం అతని హృదయంలో నాటు కుంటే, అతనికి తెలియటం వల్ల ప్రియుని కోల్పోతానేమో అని భయం వేస్తుంది. ఒకవేళ తన ఆచరణ వల్లే ప్రియుడు కలవక పోతే చాలా విచారం, దుఃఖం కలుగుతుంది. దీన్నే చింతించటం అంటారు. దీన్నే మరోవిధంగా స్థితిగా భావించాలి. హృదయంలో ఈ పరిస్థితి అధికమైతే మరోస్థితి ఉద్భవిస్తుంది. దీన్నే ఉద్దేశ్యం అంటారు. అయితే మూడు కాలాలకు సంబంధించిన సంకల్పం, ఉద్దేశ్యం కలుగుతుంది. ప్రస్తుత స్థితిలో ఇంతకు ముందు చేసే పాపాలను వదలి వేయాలి. భవిష్యత్తు పట్ల అంటే ఏ అపరాధాల వల్ల ప్రియతముడు దొరక లేదో దాన్ని వదలివేయాలి. వర్తమాన కాలం అంటే దానిలో ఎవరినైనా నష్టం కలిగించితే దాన్ని పూర్తి చేయాలి. వీటన్నిటికంటే ముందు జ్ఞానం కలిగి ఉండటమే విశ్వాసం. అంటే హృదయంలో ఏమాత్రం సంకోచం, అనుమానం రానటువంటిది.

సారాంశం ఏమిటంటే ఈ మూడు వరుస క్రమ అంశాలను తౌబహ్ అంటారు. ఇవి ఒక దాని తరువాత ఒకటి ఉంటాయి. 1. జ్ఞానం 2. విచారించటం 3. భవి ష్యత్ కాలాల్లో చెడుకు దూరంగా ఉండే గట్టి సంకల్పం. వర్తమానంలో జరిగిన వాటికి లోపాలకు పరిహారం చెల్లించటం, వీటన్నిటినీ కలిపి తౌబహ్ అంటారు.

ఖుర్ఆన్ మరియు 'హదీసు'లో తౌబహ్ గురించి దాని ప్రత్యేకతల గురించి గుచ్చిచెప్పటం జరిగింది. అల్లాహ్ (త) ఆదేశం: "... ఓ విశ్వాసులారా! మీరందరూ కలసి అల్లాహ్‌ను క్షమాపణకై వేడుకుంటే, మీరు సాఫల్యం పొందవచ్చు!" (అన్నూర్, **24:31**)

ఈ ఆయతులో ముస్లిములందరినీ తౌబహ్ చేయమని ఆదేశించడం జరిగింది. అల్లాహ్ ఆదేశం: "ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్ వైపునకు మనఃపూర్వకమైన పశ్చాత్తాపంతో, క్షమాపణ కొరకు మరలితే! మీ ప్రభువు మీ పాపాలను తొల గించి, మిమ్మల్ని క్రింద సెలయేళ్ళు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింప జేస్తాడు; ఆ రోజు అల్లాహ్ తన ప్రవక్తను మరియు అతనితోపాటు విశ్వసించిన వారిని అవమానం పాలు చేయడు. వారి కాంతి, వారి ముందు మరియు వారి కుడి వైపు నుండి ప్రసరిస్తూ ఉంటుంది.

వారు ఇలా ప్రార్థిస్తారు: 'ఓ మా ప్రభూ! మా కాంతిని మా కొరకు పరిపూర్ణం చేయి మరియు మమ్మల్ని క్షమించు. నిశ్చయంగా, నీవే ప్రతిదీ చేయగల సమర్థుడవు!' (అత్ త'హ్రీమ్, 66:8)

అల్లాహ్ ఆదేశం: "(వీరే అల్లాహ్ ముందు) పశ్చాత్తాప పడేవారు, ఆయనను ఆరాధించేవారు, స్తుతించే వారు (అల్లాహ్ మార్గంలో) సంచరించే వారు (ఉపవాసాలు చేసేవారు). ఆయన సన్నిధిలో వంగే (రుకూ'ఉ చేసే) వారు, సాష్టాంగం (సజ్దా) చేసేవారు, ధర్మమును ఆదేశించే వారు మరియు అధర్మమును నిషేధించే వారు మరియు అల్లాహ్ విధించిన హద్దులను పాటించే వారు కూడాను. మరియు విశ్వాసులకు శుభవార్త తెలుపు." (అత్తౌబహ్, **9:112**)

ఈ ఆయతులో తౌబహ్ చేసేవారి సుగుణాలను పేర్కొనడం జరిగింది. అంటే ఇటువంటి సుగుణాలు కలిగి ఉండాలి. ఈ ప్రాపంచిక జీవితాన్ని ఎంత మాత్రం నమ్మ రాదు. ఎప్పుడూ చావు భయం ఉంటుంది. అందువల్ల తౌబహ్ మరియు క్షమాపణను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించరాదు. తౌబహ్ చేసే వారిని అల్లాహ్ (త) అమితంగా ప్రేమిస్తాడు.

ఖుర్ఆన్‌లో ఇంకా ఇలా ఆదేశించాడు: " 'హా-మీమ్. ఈ గ్రంథ (ఖుర్ఆన్) అవతరణ సర్వశక్తి మంతుడు, సర్వజ్ఞుడు అయిన అల్లాహ్ తరఫు నుండి జరిగింది. పాపాలను క్షమించే వాడు మరియు పశ్చాత్తాపాన్ని అంగీకరించేవాడు, శిక్షించ టంలో కఠినుడు, ఎంతో ఉదార స్వభావుడు. ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు. (అందరీ) మరలింపు ఆయన వైపునకే ఉంది!" (ముఅ'మిన్, **40:1-3**) అంటే - 'ఖుర్ఆన్ అల్లాహ్ వద్ద నుండి అవతరింపజేయబడింది. ఆయన గౌరవం, జ్ఞానం గలవాడు. ఆయన సర్వలోపాలకు అతీతుడు. ఆయనకు ఒక రవ్వ కూడా తెలియనిది లేదు, అది ఎన్ని తెరల వెనుక ఉన్నాసరే. ఆయన పాపాలను క్షమించేవాడు. ఆయన తన వైపు మరలేవారి వైపు మరలేవాడు. అదేవిధంగా ఆయనను లక్ష్యపెట్టని వారిని, ఆయన పట్ల అహంకారంగా తలబిరుసు తనంగా ప్రవర్తించే వారిని ఐహిక వాంఛల వెంటపడి పరలోకాన్ని మరచేవారిని, అవిధేయతకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించే వాడు.'

అల్లాహ్ ఆదేశం: "(ఓ ప్రవక్తా!) నా దాసులకు ఇలా నొక్కి చెప్పు, 'కేవలం నేను క్షమించే వాడను, కరుకరుణించేవాడను మరియు నిశ్చయంగా నా శిక్షయే అతిబాధాకరమైన శిక్ష.' అని." (అల్ హిజ్ర్, **15:49-50**)

ఇటువంటి అనేకఆయతులు ఖుర్ఆన్‌లో ఉన్నాయి. వీటిలో కరుణ క్షమాపణలతో పాటు శిక్షలను గురించి కూడా పేర్కొనడం జరిగింది. దీనివల్ల దాసుడు భయం ఆశలతో ఉంటాడు. ఆయన విశాల ధనసంపదలు గలవాడు. ఆయన చాలా ఉన్నతుడు. ఆయన మహా ఉపకారి. అనంతమైన అనుగ్రహాలు, కారుణ్యాలు కలవాడు. దాసులపై ఆయన అనేక ఉపకారాలు ఉన్నాయి. వాటిని ఎవరూ లెక్క పెట్టలేరు. మరి కృతజ్ఞతలు ఎలా తెలుపగలరు? మానవులు ఒక్క అనుగ్రహానికి కూడా కృతజ్ఞతలు తెలుపలేరు. ఆయన లాంటి వారు లేరు. ఆయనవంటి గుణం ఎవరిలోనూ లేదు, ఆయన తప్ప ఎవరూ ఆరాధనకు అర్హులు కారు. ఆయన తప్ప పరిరక్షించే, సంరక్షించే వారెవరూ లేరు. అందరూ ఆయన వైపునకే వెళ్ళవలసి ఉంది. అప్పుడు ఆయన ప్రతి ఒక్కరికీ వారి ఆచరణలను గురించి త్వరగా విచారిస్తాడు. లెక్క తీసుకుంటాడు.

'ఉమర్ (ర) వద్దకు ఒక వ్యక్తి వచ్చి, "నేనొక వ్యక్తిని హత్య చేసాను. నా పశ్చాత్తాపం స్వీకరించబడు తుందా?" అని ప్రశ్నించాడు. అప్పుడు 'ఉమర్ (ర) ప్రారంభ సూరహ్ రెండు ఆయతులు పఠించి విని పించారు. ఇంకా ఇలా అన్నారు: "నిరాశ చెందకండి, సత్కార్యాలు చేస్తూ పోండి." (ఇబ్నె అబీ 'హాకిమ్)

"ఉమర్ (ర) వద్దకు సిరియాకు చెందిన ఒక వ్యక్తి వచ్చే వాడు. ఒకసారి చాలా రోజుల వరకు రాలేదు. 'ఉమర్ (ర) ప్రజలతో అతని గురించి అడిగారు. దానికి ప్రజలు, 'అతడు త్రాగటం మొదలెట్టాడు,' అని అన్నారు. 'ఉమర్ (ర) తన గుమస్తాను పిలిపించి ఇలా వ్రాయి అన్నారు, "ఉమర్ బిన్ ఖత్తాబ్ తరఫు నుండి, ఫలానా వ్యక్తి వైపు, అస్సలాము అలైకుమ్. నీ ప్రభు వును కొనియాడుతున్నాను. ఆయన తప్ప ఆరాధ్యు లెవరూ లేరు. ఆయన పాపాలను మన్నించే వాడు. పశ్చాత్తాపాన్ని స్వీకరించే వాడు. కఠినంగా శిక్షించే వాడు, గొప్ప ఉపకారం చేసేవాడు, ఆయన తప్ప మరో ఆరాధ్యుడులేడు. ఆయన వైపునకే మరలవలసి ఉంది.

ఈ ఉత్తరం అతనికి పంపి తన మిత్రులతో, 'మీ సోదరుని అల్లాహ్ మరలించమని, అతని దు'ఆ స్వీకరించమని దు'ఆ చేయండి,' అని అన్నారు. ఆ వ్యక్తికి ఉత్తరం అందిన తర్వాత ఆ వ్యక్తి ఉత్తరాన్ని అనేకసార్లు చదవటం ప్రారంభించాడు. అల్లాహ్ (త) తన శిక్ష ద్వారా భయపెట్టాడు, తన కారుణ్యం పట్ల ఆశ చూపాడు, మన్నింపు వాగ్దానంచేసాడు' అని అన్నాడు. అనేకసార్లు చదివి ఏడ్చి దైవాన్ని క్షమాపణ కోరి పశ్చాత్తాపం చెందాడు. 'ఉమర్ (ర) కు ఈ విషయం తెలిసి చాలా సంతోషించారు. 'ఇంకా ఈ విధంగానే చేయండి,' అని అన్నారు. ముస్లిముల్లోని ఎవరైనా ఈ విధంగా తప్పటడుగు వేస్తే అతనికి మార్గం చూపండి.

సా'బిత్ (ర) కథనం: ''నేను కూఫా పరిసర ప్రాంతంలో ముస్'అబ్ బిన్ 'జుబైర్ వెంట ఉన్నాను. ఒక తోటలోనికి వెళ్ళి నేను రెండు రక'అతులు నమా'జ్ ప్రారంభించాను.

సూరహ్ మూ'మిన్ పఠించసాగాను. ఇంకా నేను ఇలైహిల్ మసీ'ర్ వరకే చేరాను. నా వెనుక కంచరగాడిదపై యమనీ దుప్పట్లు కప్పుకొని ఉన్న వ్యక్తి నాతో ఇలా అన్నాడు, ''గాఫిరి జ్జంబి,'' పఠిస్తే, యా 'గాఫిరిజ్జంబి, ఇ'గ్ఫిర్లీ,' అని, ''ఖాబిలి త్తౌబి,'' అని పఠిస్తే, 'యా ఖాబిలిత్తౌబి, ఇఖ్బల్ తౌబతీ,' అని, ''షదీదుల్ ఇఖాబి'' అని పఠిస్తే, 'యా షదీదల్ ఇఖాబి, లా తుఆ'ఖి'జ్నీ,' అని పఠించు.''

ము'స్'అబ్ కథనం: నేను చూస్తే నాకు ఎవరూ కనబడ లేదు. నమా'జు ముగించి తలుపువద్దకు వెళ్ళాను. అక్కడ కొంతమంది కూర్చొని ఉన్నారు. 'యమనీ దుప్పటి కప్పుకొని ఉన్న వ్యక్తి ఎవరైనా ఇటుగా వచ్చారా?' అని వారిని అడిగాను. వారు 'ఇటుగా ఎవర్నీ వచ్చినట్లుగా, పోయినట్లుగా మేము చూడలేదు,' అని అన్నారు. అప్పుడు ప్రజలు ఆ వ్యక్తి ఇల్యాస్ అని భావించారు. ఈ ఉల్లేఖనం మరో పరంపర ద్వారా కూడా ఉల్లేఖించడం జరిగింది. అందులో ఇల్యాస్ ప్రస్తావన లేదు. (ఇబ్నె కసీర్)

ఇస్తి'గ్ఫార్ ప్రత్యేకతలను క్రింద పేర్కొనడం జరిగింది.

## మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٢٣٢٣ - [ ١ ] ( صحيح ) (٧١٩/٢)

عَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "وَاللهِ إِنِّيْ لَأَسْتَغْفِرُاللهَ وَأَتُوْبُ إِلَيْهِ فِيْ الْيَوْمِ أَكْثَرَمِنْ سَبْعِيْنَ مَرَّةً." رَوَاهُ الْبُخَارِيُّ.

2323. (1) [2/719-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''అల్లాహ్ సాక్షి! నేను రోజుకు 70 కంటే ఎక్కువ సార్లు అల్లాహ్‌ను క్షమాపణకై వేడుకుంటాను. ఆయన సన్నిధిలో పశ్చాత్తాపపడతాను.[41] (బు'ఖారీ)

٢٣٢٤ - [ ٢ ] ( صحيح ) (٧١٩/٢)

وَعَنِ الْأَغَرِّ الْمُزَنِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّهُ لَيُغَانُ عَلَى قَلْبِيْ وَإِنِّيْ لَأَسْتَغْفِرُ اللهَ فِيْ الْيَوْمِ مِائَةَ مَرَّةٍ". رَوَاهُ مُسْلِمٌ.

2324. (2) [2/719-దృఢం]

అ'గర్ర్ ము'జని (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రబోధించారు: నేను రోజుకు వందసార్లు అల్లాహ్(త)ను క్షమాభిక్ష కోసం వేడుకుంటూ ఉంటాను, అయినా అప్పు డప్పుడూ నా హృదయం మీద కూడా ఒక తెరలాంటిది క్రమ్ముకుంటూ ఉంటుంది..[42] (ముస్లిమ్)

---

41) వివరణ-2323: ప్రవక్త (స) పాపరహితులు. ప్రవక్త (స) తన అనుచర సంఘాన్ని నేర్పేందుకు, శిక్షణ ఇచ్చేందుకు, ఉన్నత స్థానాలు ఇప్పించడానికి క్షమాపణ కోరేవారు. పాపాలు క్షమించమని కాదు. 70 సార్లు అంటే ఆధిక్యత చూపటానికి, అంటే రోజుకు. అత్యధికంగా క్షమాపణ కోరుతాను అని అర్థం.

42) వివరణ-2324: యు'గాను అనే పదం 'గైన్ నుండి వచ్చింది. దీని అర్థం తెర కప్పుకోవట. దీని అర్థం ఏమిటంటే నా హృదయంపై కూడా తెర ధూళి కప్పుకుంటుంది. ఏవిధంగా అద్దంపై ధూళి పడినట్లు. దాన్ని దూరం చేయటానికి తౌబహ్ ఇస్తిగ్ఫార్ చేస్తాను. నవవీ ముస్లిమ్‌లోని ఈ 'హదీసు' వివరణలో ఇలా పేర్కొన్నారు, ''ప్రవక్త (స) ఎల్లప్పుడూ దైవ ధ్యానంలో దైవభీతిలో నిమగ్నులై ఉండేవారు. అందులో కూడా ఒక్కోసారి ఏమరుపాటుకు గురయ్యేవారు. ప్రవక్త (స) దాన్ని పాపంగా భావించేవారు. దాన్నుండి ఇస్తి'గ్ఫార్ చేసేవారు మరికొందరు ప్రవక్త (స) తన అనుచర సంఘం గురించి ఆలోచించేవారని, లేదా జిహాద్ ఏర్పాట్లలో శత్రువును ఓడించే ఏర్పాట్లలో నిమగ్నులై ఉండేవారు. అయితే ఇవి కూడా దైవారాధనలే వాటి

٢٣٢٥ - [ ٣ ] ( صحيح ) (٧١٩/٢)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يَا أَيُّهَا النَّاسُ تُوْبُوْا إِلَى اللهِ فَإِنِّيْ أَتُوْبُ إِلَيْهِ فِيْ الْيَوْمِ مِائَةَ مَرَّةٍ". رَوَاهُ مُسْلِمٌ.

2325. (3) [2/719-దృఢం]

అ'గర్ర్ ము'జని (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం "ప్రజలారా! మీరు పశ్చాత్తాపంతో అల్లాహ్(త) వైపు మర లండి. నేను రోజుకి 100 సార్లు పశ్చాత్తాపంతో అల్లాహ్(త) వైపు మరలుతూ ఉంటాను." (ముస్లిమ్)

٢٣٢٦ - [ ٤ ] ( صحيح ) (٧١٩/٢)

وَعَنْ أَبِيْ ذَرٍّرَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فِيْمَا يَرْوِيْ عَنِ اللهِ تَبَارَكَ وَتَعَالى أَنَّهُ قَالَ: "يَا عِبَادِيْ إِنِّيْ حَرَّمْتُ الظُّلْمَ عَلَى نَفْسِيْ وَجَعَلْتُهُ بَيْنَكُمَ مُحَرَّمًا فَلَا تَظَالَمُوْا. يَا عِبَادِيْ كُلُّكُمْ ضَالٌّ إِلَّا مَنْ هَدَيْتُهُ فَاسْتَهْدُوْنِيْ أَهْدِكُمْ. يَا عِبَادِيْ كُلُّكُمْ جَائِعٌ إِلَّا مَنْ أَطْعَمْتُهُ فَاسْتَطْعِمُوْنِيْ أُطْعِمُكُمْ. يَا عِبَادِيْ كُلُّكُمْ عَارٍ إِلَّا مَنْ كَسَوْتُهُ فَاسْتَكْسُوْنِيْ أَكْسُكُمْ. يَا عِبَادِيْ إِنَّكُمْ تُخْطِئُوْنَ بِاللَّيْلِ وَالنَّهَارِ وَأَنَا أَغْفِرُ الذُّنُوْبَ جَمِيْعًا فَاسْتَغْفِرُوْنِيْ أَغْفِرْ لَكُمْ. يَا عِبَادِيْ إِنَّكُمْ لَنْ تَبْلُغُوْا ضُرِّيْ فَتَضُرُّوْنِيْ وَلَنْ تَبْلُغُوْا نَفْعِيْ فَتَنْفَعُوْنِيْ. يَا عِبَادِيْ لَوْ أَنَّ أَوَّلَكُمْ وَآخِرَكُمْ وَإِنْسَكُمْ وَجِنَّكُمْ كَانُوْا أَتْقَى قَلْبِ رَجُلٍ وَاحِدٍ مِّنْكُمْ مَا زَادَ ذَلِكَ فِيْ مُلْكِيْ شَيْئًا. يَا عِبَادِيْ لَوْ أَنَّ أَوَّلَكُمْ وَآخِرَكُمْ وَإِنْسَكُمْ وَجِنَّكُمْ كَانُوْا عَلَى أَفْجَرِ قَلْبِ وَّاحِدٍ مِّنْكُمْ مَا نَقَصَ ذلك مِنْ مُلْكِيْ شَيْئًا. يَا عِبَادِيْ لَوْ أَنَّ أَوَّلَكُمْ وَآخِرَكُمْ وَإِنْسَكُمْ وَجِنَّكُمْ قَامُوْا فِيْ صَعِيْدٍ وَاحِدٍ فَسَأَلُوْنِيْ فَأَعْطَيْتُ كُلَّ إِنْسَانٍ مَسْأَلَتَهُ مَا نَقَصَ ذَلِكَ مِمَّا عِنْدِيْ إِلَّا كَمَا يَنْقُصُ الْمِخْيَطُ إِذَا أُدْخِلَ الْبَحْرَ. يَا عِبَادِيْ إِنَّمَا هِيَ أَعْمَالُكُمْ أُحْصِيْهَا عَلَيْكُمْ ثُمَّ أُوَفِّيْكُمْ إِيَّاهَا فَمَنْ وَجَدَ خَيْرًا فَلْيَحْمَدِ اللهَ وَمَنْ وَّجَدَ غَيْرَ ذَلِكَ فَلَا يَلُوْمَنَّ إِلَّا نَفْسَهُ". رَوَاهُ مُسْلِمٌ.

2326. (4) [2/719-దృఢం]

అబూ జ'ర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం: అల్లాహ్ ఆదేశం, "నా దాసులారా! నాపై నేను దౌర్జన్యాన్ని నిషేధించు కున్నాను, మీ మధ్య కూడా నేను దౌర్జన్యాన్ని నిషేధించాను. కనుక మీరు పరస్పరం దౌర్జన్యానికి పాల్పడకండి. "నా దాసులారా! మీలో ప్రతి ఒక్కడూ దారి తప్పినవాడే. నేను మార్గం చూపిన వ్యక్తి తప్ప. కనుక సన్మార్గం చూపమని నన్ను ప్రార్థించండి. నేను మీకు మార్గం చూపుతాను. నా దాసులారా! మీలో ప్రతి ఒక్కడూ ఆకలిగొన్న వాడే. నేను అన్నం పెట్టిన వాడు తప్ప. కనుక మీ జీవనోపాధికై నన్ను అర్థించండి. నేను మీకు అన్నం పెడతాను. నా దాసులారా! మీలో ప్రతివాడూ దుస్తులు లేనివాడే. నేను తొడిగించిన వాడు తప్ప. కనుక నన్ను వస్త్రాలకై అర్థించండి. నేను మీకు వస్త్రాలను ప్రదానం చేస్తాను. నా దాసులారా! మీరు రాత్రి, పగలు పాపాలు చేస్తుంటారు. నేను పాపాలన్నిటినీ మన్నించ గలను. కనుక నన్ను క్షమాభిక్షకై వేడుకోండి. నేను మిమ్మల్ని క్షమిస్తాను. ఓ నా దాసులారా! మీరందరూ కలసి నాకు నష్టం కలిగించాలని కోరినా, మీరు ఏ మాత్రం నాకు నష్టం కలిగించలేరు. అదేవిధంగా ఒకవేళ మీరు నాకు లాభం చేకూర్చదలచినా నాకు లాభం చేకూర్చ లేరు. ఓ నా దాసులారా! మీ పూర్వీకులు మీ ముందువారు, మానవులు జిన్నులు అందరూ కలసి దైవభీతిపరులైనా మీ దైవభీతి నా సామ్రాజ్యానికి ఎటువంటి లాభం చేకూర్చదు. ఓ నా దాసులారా! మీరంతా మానవులు, జిన్నులు స్త్రీలు పురుషులు దుర్మార్గులై నా సామ్రాజ్యానికి ఎటువంటి హాని తలపెట్టలేరు. ఓ నా దాసులారా! మీ పూర్వీకులు, ముందు వారు స్త్రీలు పురుషులు ఒకచోట నిలబడి మీరు కోరింది అడిగినా, ప్రతి ఒక్కరికీ వారడిగినంత నేను ఇచ్చివేసినా నా సామ్రాజ్యంలో ఏమాత్రం కొరతరాదు. సూదికి తగిలినంత నీరు తప్ప. ఓ నా దాసులారా! మీ ఆచరణలను కనిపెట్టి ఉన్నాను. వాటిని వ్రాస్తూ ఉన్నాను. వాటికి పూర్తి ప్రతిఫలం ఇవ్వటానికి, మీకు మంచి జరిగితే అల్లాహ్‌కు

---

క్షమాపణ కోసం ప్రవక్త (స) ఇస్తి'గ్ఫార్ చేసేవారు. అందువల్లే, "పుణ్యాత్ముల సత్కార్యాలు, సన్నిహితుల పొరపాట్లు అనబడతాయి. కొందరు తెర అంటే ప్రశాంతత అని అభిప్రాయపడ్డారు. ఇస్తి'గ్ఫార్ దాస్యాన్ని బహిర్గతం చేయడానికి. ముహాసిబీ ఇలా అభిప్రాయపడ్డారు, "ప్రవక్తలు, దైవదూతలు అల్లాహ్ గొప్పతనం వల్ల ఆయనకు భయపడతారు. అయితే వారికి శిక్ష భయం లేదు. మరియ కొందరు, "ఇవి ఎలాంటివంటే ఇవి అల్లాహ్‌కు తప్ప ఇతరు లెవ్వరికీ తెలియదు అని అభిప్రాయపడ్డారు. షా'జిలీ "హువ ఐను అన్‌వారిన్ లా 'గైను అ'గ్‌బారిన్" అభిప్రాయపడ్డారు.

కృతజ్ఞతలు తెలుపండి, దీనికి వ్యతిరేకంగా జరిగితే తన్ను తాను చీవాట్లు పెట్టుకోవాలి.[43] (ముస్లిమ్)

٢٣٢٧ - [ ٥ ] ( متفق عليه ) (٧٢٠/٢)

وَعَنْ أَبِيْ سَعِيْدِ الْخُدْرِيْ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "كَانَ فِيْ بَنِيْ إِسْرَائِيْلَ رَجُلٌ قَتَلَ تِسْعَةً وَّتِسْعِيْنَ إِنْسَانًا ثُمَّ خَرَجَ يَسْأَلُ فَأَتَى رَاهِبًا فَسَأَلَهُ فَقَالَ: أَلَهُ تَوْبَةٌ قَالَ: لَا فَقَتَلَهُ وَجَعَلَ يَسْأَلُ. فَقَالَ لَهُ رَجُلٌ ائْتِ قَرْيَةَ كَذَا وَكَذَا فَأَدْرَكَهُ الْمَوْتُ فَنَاءَ بِصَدْرِهِ نَحْوَهَا فَاخْتَصَمَتْ فِيْهِ مَلَائِكَةُ الرَّحْمَةِ وَمَلَائِكَةُ الْعَذَابِ. فَأَوْحَى اللهُ إِلَى هَذِهِ أَنْ تَقَرَّبِيْ وَإِلَى هَذِهِ أَنْ تَبَاعَدِيْ. فَقَالَ قِيْسُوْا مَا بَيْنَهُمَا فَوُجِدَ إِلَى هَذِهِ أَقْرَبَ بِشِبْرٍ فَغُفِرَ لَهُ".

2327. (5) [2/720-ఏకీభవితం]

అబూ స'యీద్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచించారు, "బనీ ఇస్రాయీ'ల్‌లో ఒక వ్యక్తి ఉండే వాడు. అతడు 99 మందిని హత్యచేసాడు. మళ్ళీ ఆ వ్యక్తి ఈ సమస్య గురించి పరిష్కారం అడగడానికి బయలుదేరాడు. ఒక పండితుని వద్దకు వెళ్ళాడు. అతన్ని ఈ సమస్య గురించి ప్రశ్నించాడు. ఆ పండితుడు కాదు అని సమాధానం ఇచ్చాడు. ఆ వ్యక్తి అతన్ని కూడా చంపివేసాడు. 100 హత్యలు పూర్తయ్యాయి. మళ్ళీ ఆ వ్యక్తి ఆ సమస్య కోసం మరొకరి వద్దకు వెళ్ళాడు, సమస్యను పరిష్కరించమని అన్నాడు. అంటే 100 హత్యలు చేసి ఒకవేళ పశ్చాత్తాపం చెందగోరితే అతని పశ్చాత్తాపం స్వీకరించబడుతుందా లేదా అని ప్రశ్నించాడు. దానికి ఆ పండితుడు ఉందని చెప్పి "నువ్వు ఫలానా చోటికి వెళ్ళు. అక్కడ కొంత మంది అల్లాహ్(త) ను ఆరాధించడంలో నిమగ్నులై ఉన్నారు. నీవు కూడా వారితో కలిసి అల్లాహ్(త)ను ఆరాధించు. అని పంపాడు. ఆ వ్యక్తి బయలుదేరాడు. సగం దూరం వెళ్ళేసరికి అతనికి మరణసమయం దగ్గర పడింది. నడవలేక నేలపై ప్రాకుతూ ఊరివైపు ముందుకు సాగుతున్నాడు. మరణం సంభ వించింది. కారుణ్య దూతలు, శిక్షించే దూతలు ఇరువురూ వచ్చారు. వారి మధ్య వివాదం తలెత్తింది. 'అతడు పశ్చాత్తాపం చెంది వచ్చాడు, అందువల్ల మేము అతని ప్రాణం తీస్తాము,' అని కారుణ్య దూతలు అన్నారు. 'అతడు 100 హత్యలు చేసాడు, అందువల్ల మేము అతని ప్రాణం తీస్తాము,' అని శిక్షించే దూతలు అన్నారు. అప్పుడు అల్లాహ్(త) చేరవలసిన ఊరును దగ్గరగా అవమని, విడిచి వెళ్ళిన ఊరిని దూరంగా అవమని ఆదేశించాడు. దైవదూతలను రెంటినీ కొలవమని ఆదేశించాడు. కొలచి చూస్తే ఆ వ్యక్తి పాప విముక్తి కోసం పోదలచు కున్న ఊరు ఒక జానెడు దగ్గరగా ఉంది. అప్పుడు కారుణ్య దూతలు అతన్ని తమ అధీనం లోనికి తీసుకున్నారు ఇంకా అతన్ని క్షమించడం జరిగింది.[44] (బు'ఖారీ, ముస్లిమ్)

43) వివరణ-2326: ఖుర్ఆన్‌లో ఆయతుల్ కుర్సీ, 'హదీసు'ల్లో ఈ 'హదీసు' అల్లాహ్ గొప్పతనాన్ని ఔన్న త్యాన్ని తెలుపడంలో ప్రధానపాత్ర వహిస్తున్నాయి. ఈ 'హదీసు' ద్వారా అల్లాహ్(త) అధికారం దాసుల అధికారం వంటిది కాదని తెలుస్తుంది. ఆయన నిరపేక్షాపరుడు. ఆయనకు ఏమాత్రం భయం లేదు. దాసుడు ఎలాంటివాడయినా ఆయన ముందు వినయవిధేయతలతో తలవంచి ఉండటం తప్ప మరేమీ చేయలేడు. మానవులందరూ ఆయన దాసులు. ఆయన మహాచక్రవర్తి. ఆయన ఉభయ లోకాల్లోనూ ఆహారం ప్రసాదిస్తాడు, తినిపిస్తాడు. ఆయన తప్ప మరెవ్వరూ యజ మానులు కారు. సహాయకులు కారు. ఆయన సామ్రాజ్యం ఎంత విశాలంగా ఉందంటే మానవులందరూ సజ్జనులుగా మారినా ఆయనకు రవ్వంత లాభం లేదు. అదేవిధంగా మానవులందరూ పాపాత్ములుగా మారినా అతనికి ఎలాంటి నష్టం లేదు.అల్లాహ్(త) ప్రియదాసులు సిఫారసు చేస్తారని 'హదీసు'లో వచ్చింది. అంటే ఆయన ఆదేశం ప్రకారం సిఫారసు చేస్తారు. దాసుడు చక్రవర్తి ఆదేశంతో పాపాత్ముని కొరకు సిఫారసు చేస్తారు. వత్తిడివల్ల కాదు. ఆయనపై ఎవరి అధికారమూ చెల్లదు. అతన్ని వ్యతిరేకించటం ఎవరితరమూ కాదు. ఇటువంటి వారిని ఆయన ఒక్క నిమిషంలో నాశనం చేసివేస్తాడు.

44) వివరణ-2327: నవవీ ముస్లిమ్ వివరణలో ఇలా అభిప్రాయపడ్డారు, "ఉద్దేశ్యపూర్వకంగా హత్యచేసిన వాని పశ్చాత్తాపం స్వీకరించబడుతుందని ధార్మిక పండుతు లందరూ ఏకాభిప్రాయం కలిగి ఉన్నారు. అయితే ఇబ్నె 'అబ్బాస్ మరియు ఇతరులు హంతకుని పశ్చాత్తాపం స్వీకరించబడదని అభిప్రాయపడటం అసహ్య సూచకంగా ఉంది. **ఖుర్ఆన్‌లో,** " మరియు ఎవడైతే ఒక విశ్వాసిని బుద్ధి పూర్వకంగా చంపుతాడో అతని ప్రతీకారం నరకమే! అందులో అతడు శాశ్వతంగా

తాడు. సూర్యుడు పడమటి దిక్కు నుంచి ఉదయించే వరకు ఇలా కొనసాగుతూ ఉంటుంది.[46] (ముస్లిమ్)

٢٣٣٠ - [ ٨ ] ( متفق عليه ) (٧٢١/٢)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ الْعَبْدَ إِذَا اعْتَرَفَ ثُمَّ تَابَ تَابَ اللهُ عَلَيْهِ".

2330. (8) [2/721-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "దాసుడు తన పాపాలను ఒప్పుకొని పశ్చాత్తాపం చెందితే అల్లాహ్(త) పశ్చాత్తాపం స్వీకరిస్తాడు." (బు'ఖారీ, ముస్లిమ్)

٢٣٣١ - [ ٩ ] ( صحيح ) (٧٢١/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ تَابَ قَبْلَ أَنْ تَطْلُعَ الشَّمْسُ مِنْ مَّغْرِبِهَا تَابَ اللهُ عَلَيْهِ". رَوَاهُ مُسْلِم .

2331. (9) [2/721-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "సూర్యుడు పడమటి దిక్కు నుండి ఉదయించనంత వరకు తన పాపాలపై పశ్చాత్తాపం చెందేవాని పశ్చాత్తాపాన్ని అల్లాహ్(త) స్వీకరిస్తూ ఉంటాడు. (ముస్లిమ్)

٢٣٣٢ - [ ١٠ ] ( صحيح ) (٧٢١/٢)

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "للهُ أَشَدُّ فَرَحًا بِتَوْبَةِ عَبْدِهِ حِيْنَ يَتُوْبُ إِلَيْهِ مِنْ أَحَدِكُمْ كَانت رَاحِلَتُهُ بِأَرْضِ فُلَاةٍ فَانْفَلَتَتْ مِنْهُ وَعَلَيْهَا طَعَامُهُ وَشَرَابُهُ فَأَيِسَ مِنْهَا فَأَتَى شَجَرَةً فَاضْطَجَعَ فِيْ ظِلِّهَا قَدْ أَيِسَ مِنْ رَاحِلَتِهِ فَبَيْنَمَا هُوَ كَذَلِكَ إِذْ هُوَ بِهَا قَائِمَةٌ عِنْدَهُ فَأَخَذَ بِخِطَامِهَا. ثُمَّ قَالَ مِنْ شِدَّةِ الْفَرَحِ: اَللّٰهُمَّ أَنْتَ عَبْدِيْ وَأَنَا رَبُّكَ أَخْطَأَ مِنْ شِدَّةِ الْفَرَحِ". رَوَاهُ مُسْلِمٌ.

2332. (10) [2/721-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచించారు, "అల్లాహ్ (త) తన దాసుడు, పాపాలపై పశ్చాత్తాప పడినందుకు ఎడారి ప్రదేశంలో ఒంటెను పోగొట్టు కొని తిరిగి పొందిన వ్యక్తికన్నా ఎక్కువగా సంతోషిస్తాడు.

46) వివరణ-2329: అంటే తీర్పు దినం వరకు అల్లాహ్ (త) దు'ఆ (ప్రార్థన) స్వీకరిస్తూ ఉంటాడు. చేయిచాపడం అంటే విశాల క్షమాగుణానికి నిదర్శనం. ఇతర దైవ గుణాల వంటివి. చేయిచాచే స్థితిని మనం తెలుసు కోలేము. దాని ఉనికి, రూపం అగోచరం వంటిది.

٢٣٢٨ - [ ٦ ] ( صحيح ) (٧٢١/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "وَالَّذِيْ نَفْسِيْ بِيَدِهِ لَوْلَمْ تُذْنِبُوْا لَذَهَبَ اللهُ بِكُمْ وَلَجَاءَ بِقَوْمٍ يُذْنِبُوْنَ فَيَسْتَغْفِرُوْنَ اللهَ فَيَغْفِرُ لَهُمْ". رَوَاهُ مُسْلِمٌ.

2328. (6) [2/721-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఎవరి చేతిలో నా ప్రాణం ఉందో ఆ అల్లాహ్ (త) సాక్షి! ఒకవేళ మీరు పాపం చేయకపోతే అల్లాహ్ (త) మిమ్మల్ని నాశనం చేసి మరొక జాతిని తీసుకు వస్తాడు. వారు పాపం చేసి, క్షమాపణ కోరుతారు. అల్లాహ్ (త) వారిని క్షమించి వేస్తాడు." [45] (ముస్లిమ్)

٢٣٢٩ - [ ٧ ] ( صحيح ) (٧٢١/٢)

وَعَنْ أَبِيْ مُوْسَى رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ اللهَ يَبْسُطُ يَدَهُ بِاللَّيْلِ لِيَتُوْبَ مُسِيْءُ النَّهَارِ وَيَبْسُطُ يَدَهُ بِالنَّهَارِ لِيَتُوْبَ مَسِيْءُ اللَّيْلِ حَتَّى تَطْلُعَ الشَّمْسُ مِنْ مَغْرِبِهَا". رَوَاهُ مُسْلِمٌ.

2329. (7) [2/721-దృఢం]

అబూ మూసా (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, పగటి పూట పాపం చేసినవాడు రాత్రి పశ్చాత్తాపం చెందాలని, అల్లాహ్(త)క్షమించడానికి రాత్రివేళ తన చేయిని చాపు తాడు. అలాగే రాత్రివేళ పాపంచేసిన వాడు పగలు పశ్చా త్తాపం చెందాలని, అల్లాహ్ (త) క్షమించడానికి పగటి పూట తన చేయిని చాచి ఉంచు

ఉంటాడు మరియు అతనిపై అల్లాహ్ ఆగ్రహం మరియు శాపం (బహిష్కారం) ఉంటుంది మరియు ఆయన (అల్లాహ్) అతని కొరకు ఘోరమైన శిక్షను సిద్ధపరిచాడు.'' (అన్ నిసా', 4:93) అయితే అది అల్లాహ్(త) ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంది. అల్లాహ్ (త) శిక్షించగలడు, క్షమించగలడు. మరి కొందరు ఒకవేళ ఎవరైనా విశ్వాసిని ధర్మసమ్మతంగా భావించి వధించినవాడు అవిశ్వాసి అయిపోతాడు. లేదా ఖాలిదన్ అంటే చాలా కాలం వరకు ఉండటం అని అర్థం.

45) వివరణ-2328: ఈ 'హదీసు' వల్ల మానవుడు తప్పు కుండా పాపం చేస్తాడని దేవుడు తప్పకుండా క్షమిస్తా డని తెలిసింది. ఒకవేళ పాపాలు చేయకపోతే పాపాలు చేసే, క్షమాపణలు కోరే జాతిని తీసుకువస్తాడు. ఎందు కంటే అల్లాహ్(త) కారుణ్యం చాలా విశాలమైనది. ఇంకా అల్లాహ్(త) క్షమించేవాడూ, దయా మయుడూను.

'ఒక వ్యక్తి ఎడారి ప్రాంతంలో తన ఒంటెపై ప్రయాణిస్తున్నాడు. దానిపైనే అతని ఆహారసామగ్రి, నీరు ఉన్నాయి. మార్గం మధ్యలో ఆ ఒంటె తప్పిపోయింది. అతను ఇక ఆ ఒంటె దొరకదని భావించాడు. వెతికి వెతికి నిరాశతో తిరిగివచ్చి ఓ చెట్టు నీడలో మేనువాల్చాడు. ఇంతలో ఆ ఒంటె వచ్చి అతని ముందు నిలబడింది. వెంటనే అతను దాని ముక్కుతాడు పట్టుకొని ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బై పోయి, "ఓ అల్లాహ్(త)! నీవు నా దాసుడివి. నేను నీ ప్రభువును." అన్నాడు. సంతోషం పట్టలేక ఆ వ్యక్తి మాటలు అలా తడబడ్డాయను కుంటే నిశ్చయంగా అల్లాహ్ (త) తన దాసుని పశ్చాత్తాపంపై అంతకన్నా ఎక్కువగానే సంతోషిస్తాడు. (ముస్లిమ్)

٢٣٣٣ - [ ١١ ] ( متفق عليه ) (٧٢٢/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ عَبْدًا أَذْنَبَ ذَنْبًا فَقَالَ: رَبِّ أَذْنَبْتُ فَاغْفِرْهُ. فَقَالَ رَبُّهُ: أَعَلِمَ عَبْدِيْ أَنَّ لَهُ رَبًّا يَغْفِرُ الذَّنْبَ وَيَأْخُذُ بِهِ؟ غَفَرْتُ لِعَبْدِيْ ثُمَّ مَكَثَ مَاشَاءَ اللهُ ثُمَّ أَذْنَبَ ذَنْبًا. فَقَالَ: رَبِّ أَذْنَبْتُ ذَنْبًا فَاغْفِرْهُ. فَقَالَ رَبُّهُ: أَعْلِمَ عَبْدِيْ أَنَّ لَهُ رَبًّا يَغْفِرُالذَّنْبَ وَيَأْخُذُ بِهِ؟ غَفَرْتُ لِعَبْدِيْ ثُمَّ مَكَثَ مَا شَاءَ اللهُ ثُمَّ أَذْنَبَ ذَنْبًا قَالَ: رَبِّ أَذْنَبْتُ ذَنْبًا آخَرَ فَاغْفِرْهُ لِيْ. فَقَالَ: أَعَلِمَ عَبْدِيْ أَنَّ لَهُ رَبًّا يَغْفِرُالذَّنْبَ وَيَأْخُذُ بِهِ؟ غَفَرْتُ لِعَبْدِيْ فَلْيَفْعَلْ مَا شَاءَ".

2333. (11) [2/722-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచించారు, "దాసుడు పాపానికి పాల్పడిన తర్వాత విచారిస్తూ ఇలా అంటాడు, "ఓ నా ప్రభూ! నేను పాపానికి పాల్పడ్డాను, నన్ను క్షమించు." అతని ప్రభువు, "నా దాసునికి అతని ప్రభువు ఉన్నాడని, పాపాలను క్షమిస్తాడని, పాపాల వల్ల విచారిస్తాడని తెలుసా? నేను నా దాసున్ని క్షమించాను." అని అంటాడు. ఆ తరువాత ఆ దాసుడు కొంతకాలం వరకు పాపాలకు దూరంగా ఉంటాడు. అల్లాహ్ కోరినంత వరకు పాపాలకు పాల్పడలేదు. ఆ తరువాత మళ్ళీ పాపాలకు పాల్పడ్డాడు. మళ్ళీ ఆ దాసుడు, "ఓ నా ప్రభూ! నేను పాపాలకు పాల్పడ్డాను, నన్ను క్షమించు," అని అంటాడు. అప్పుడు అల్లాహ్ (త) "నా దాసునికి అతని ప్రభువు ఉన్నాడని, తాను కోరినపుడు క్షమిస్తాడు, తాను కోరినపుడు పట్టుకుంటాడు. అందువల్ల ఓ దైవదూతలారా మీరు సాక్ష్యంగా ఉండండి. నేను నా దాసున్ని క్షమించి వేసాను. అని అంటాడు." ఆ తరువాత కొంతకాలం అంటే అల్లాహ్ కోరినన్నాళ్ళు పాపాలకు దూరంగా ఉన్నాడు. ఆ తరువాత మళ్ళీ పాపాలకు పాల్పడ్డాడు. ఆ వెంటనే విచారిస్తూ ఇలా అంటాడు, "ఓ నా ప్రభూ! నేను పాపాలకు పాల్పడ్డాను. నన్ను క్షమించు. అప్పుడు అల్లాహ్ (త) నా దాసునికి అతని ప్రభువు ఉన్నాడని, కోరినపుడు క్షమిస్తాడని, కోరినపుడు పట్టుకుంటాడని తెలుసా? ఓ దైవదూతలారా, సాక్షిగా ఉండండి. నేను అతన్ని క్షమించివేసాను. అతను కోరింది చేసుకోవచ్చు. అంటే, 'అతను క్షమాపణ కోరుతున్నంత వరకు నేను క్షమిస్తూ ఉంటాను' అని అంటాడు." [47] (బు'ఖారీ, ముస్లిమ్)

٢٣٣٤ - [ ١٢ ] ( صحيح ) (٧٢٢/٢)

وَعَنْ جُنْدُبٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم حَدَّثَ: "أَنَّ رَجُلًا قَالَ: وَاللهِ لَا يَغْفِرُ اللهُ لِفُلَانٍ. وَأَنَّ اللهَ تَعَالى قَالَ: مَنْ ذَا الَّذِيْ يَتَأَلَّى عَلَيَّ أَنِّيْ لَا أَغْفِرُ لِفُلَانٍ فَإِنِّيْ قَدْ غَفَرْتُ لِفُلَانٍ وَ أَحْبَطْتُّ عَمَلَكَ". أَوْ كَمَا قَالَ. رَوَاهُ مُسْلِمٌ.

2334. (12) [2/722-దృఢం]

జున్‌దుబ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "పూర్వ కాలంలో ఒక వ్యక్తి ఇలా అన్నాడు, "అల్లాహ్ సాక్షి! ఫలానా వ్యక్తిని అల్లాహ్ (త) క్షమించడు." అప్పుడు అల్లాహ్ (త) ఇలా అన్నాడు, "ఎవరీ వ్యక్తి, నాపై ప్రమాణం చేసి 'నేను ఫలానా వ్యక్తిని క్షమించను,' అని అంటున్నాడు. ఓ దూతలారా! మీరు సాక్ష్యంగా ఉండండి. నేను ఫలానా వ్యక్తిని క్షమించాను. ఇంకా ఈ ప్రమాణం చేసిన వ్యక్తి ఆచరణను రద్దుచేసాను." [48] (ముస్లిమ్)

---

47) వివరణ-2333: నవవీ (ర) ముస్లిమ్ వివరణలో ఇలా పేర్కొన్నారు, "ఈ 'హదీసు' వల్ల తెలిసిన విషయం ఏమిటంటే ఒకవేళ ఎవరైనా 100 సార్లు లేదా 1000 సార్లు పాపం చేసి ప్రతి పాపం తర్వాత క్షమాపణ కోరితే అల్లాహ్(త) అతని పశ్చాత్తాపాన్ని స్వీకరిస్తాడు. అతని పాపాలను క్షమిస్తాడు. 100 పాపాలు చేసి ఆ తరువాత పశ్చాత్తాపం చెందితే అప్పుడు కూడా క్షమిస్తాడు. ఇప్పుడు కోరింది చేసుకోవచ్చు. అంటే పాపాలు చేసి వెంటనే పశ్చాత్తాపం చెందుతున్నంత వరకు నేను క్షమిస్తూ ఉంటాను అని అర్థం.

48) వివరణ-2334: అంటే పూర్వకాలంలో ఒక వ్యక్తి పాపాలు చేస్తుండేవాడు. ఎవరో అతన్ని 'అల్లాహ్ నిన్ను

٢٣٣٥ - [ ١٣ ] ( صحيح ) (٧٢٢/٢)

وَعَنْ شَدَّادِ بْنِ أَوْسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "سَيِّدُ الْإِسْتِغْفَارِ أَنْ تَقُوْلَ: "اَللّٰهُمَّ أَنْتَ رَبِّيْ لَا إِلٰهَ إِلَّا أَنْتَ خَلَقْتَنِيْ وَأَنَا عَبْدُكَ وَأَنَا عَلَى عَهْدِكَ وَوَعْدِكَ مَا اسْتَطَعْتُ أَعُوْذُ بِكَ مِنْ شَرِّ مَا صَنَعْتُ أَبُوْءُ لَكَ بِنِعْمَتِكَ عَلَيَّ وَأَبُوْءُ بِذَنْبِيْ فَاغْفِرْ لِيْ فَإِنَّهُ لَا يَغْفِرُ الذُّنُوْبَ إِلَّا أَنْتَ". قَالَ: "وَمَنْ قَالَهَا مِنَ النَّهَارِ مُوْقِنًا بِهَا فَمَاتَ مِنْ يَوْمِهِ قَبْلَ أَنْ يُمْسِيَ فَهُوَ مِنْ أَهْلِ الْجَنَّةِ وَمَنْ قَالَهَا مِنَ اللَّيْلِ وَهُوَ مُوْقِنٌ بِهَا فَمَاتَ قَبْلَ أَنْ يُصْبِحَ فَهُوَ مِنْ أَهْلِ الْجَنَّةِ". رَوَاهُ الْبُخَارِيُّ.

2335. (13) [2/722-దృఢం]

షద్దాద్ బిన్ ఔస్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచించారు, సయ్యిదుల్ ఇస్తి'గ్ఫార్ అంటే, "అల్లాహుమ్మ అన్త రబ్బీ ,లా ఇలాహ ఇల్లా అంత, 'ఖలఖ్తనీ వ అనా అబ్దుక, వ అనా 'అలా అహ్ దిక, వ వ'అదిక మస్త'తాతు, అ'ఊజుబిక మిన్ షర్రి మా సన'అతు, అబూఉ' లక బిని'అమతిక 'అలయ్య, వ అబూఉ' బిజ'న్ బీ, ఫ'గ్ఫిర్లీ, ఫ ఇన్నహూ లా యగ్ఫిరుజ్జు'నూబ ఇల్లా అంత " - 'ఓ అల్లాహ్(త)! నీవే నా ప్రభువవు. నీవు తప్ప ఆరాధ్య దేవుడు మరొకడు లేడు. నీవు నన్ను పుట్టించావు. నేను నీదాసుణ్ణి. నీతో చేసిన ప్రమాణాన్ని, వాగ్దానాన్ని నా శక్తి మేరకు, నెరవేర్చటానికి కృషి చేస్తున్నాను. నేను చేసుకున్న చెడు పనుల కీడు నుండి నీ శరణు కోరు తున్నాను. నీవు నాకు చేసిన ఉపకారాలను ఒప్పు కుంటున్నాను. నా పాపాలను అంగీకరిస్తున్నాను. నన్ను క్షమించు, నీవు తప్ప క్షమించే వాడు ఎవడూ లేడు. ఎవరైనా పగటిపూట చిత్తశుద్ధితో దీనిని పఠించి సాయంత్రం మరణిస్తే అతను స్వర్గానికి వెళతాడు. మరెవరైనా రాత్రిపూట చిత్త శుద్ధితో దీనిని పఠించి ఉదయం కాకముందే మరణిస్తే అతను స్వర్గంలోనికి ప్రవేశిస్తాడు. (బు'ఖారీ)

## اَلْفَصْلُ الثَّانِيْ రెండవ విభాగం

٢٣٣٦ - [ ١٤ ] ( لم تتم دراسته ) (٧٢٣/٢)

عَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "قَالَ اللهُ تَعَالى: يَا ابْنَ آدَمَ إِنَّكَ مَا دَعَوْتَنِيْ وَرَجَوْتَنِيْ غَفَرْتُ لَكَ عَلَى مَا كَانَ فِيْكَ وَلَا أُبَالِيْ يَا ابْنَ آدَمَ إِنَّكَ لَوْ بَلَغَتْ ذُنُوْبُكَ عَنَانَ السَّمَاءِ ثُمَّ اسْتَغْفَرْتَنِيْ غَفَرْتُ لَكَ وَلَا أُبَالِيْ يَا ابْنَ آدَمَ إِنَّكَ لَوْ لَقِيْتَنِيْ بِقُرَابِ الْأَرْضِ خَطَايَا ثُمَّ لَقِيْتَنِيْ لَا تُشْرِكُ بِيْ شَيْئًا لَأَتَيْتُكَ بِقِرَابِهَا مَغْفِرَةً". رَوَاهُ التِّرْمِذِيُّ .

2336. (14) [2/723-అపరిశోధితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ ఆదేశం, "ఓ మానవుడా! నువ్వు నన్ను దు'ఆ చేస్తున్నంత వరకు అంటే నువ్వు నన్ను క్షమాపణ కోరుతున్నంత వరకు, నా కారుణ్యం పట్ల ఆశ ఉన్నంతవరకు, నీ పాపాలను నేను మన్నిస్తూ ఉంటాను. నీవు ఏ పాపం చేసి ఉన్నా నాకేం అభ్యంతరం లేదు. అంటే నిన్ను క్షమించటం నాకేమంత పెద్ద పనికాదు. ఓ ఆదమ్ కుమారా! ఒకవేళ నీ పాపాలు ఆకాశానికి చేరినా అంటే భూమి నుండి ఆకాశం వరకు పాపాలు నిండివున్నా నీవు నన్ను క్షమాపణ కోరితే నేను నిన్ను క్షమిస్తాను. ఇంకా నేను దాన్నేమి పట్టించుకోను. ఇంకా ఓ ఆదమ్ కుమారా! ఒకవేళ నీవు భూమినిండా పాపాలు చేసి నన్ను కలిసి, నాకు ఇతరులెవ్వరినీ సాటికల్పించ కుండా ఉంటే నేను భూమినిండా క్షమాపణ తీసుకొని నిన్ను కలుస్తాను."[49] (తిర్మిజి')

٢٣٣٧ - [ ١٥ ] ( لم تتم دراسته ) (٧٢٣/٢)

وَرَوَاهُ أَحْمَدُ وَالدَّارِمِيُّ عَنْ أَبِيْ ذَرٍّ وَقَالَ التِّرْمِذِيُّ: هٰذَا حَدِيْثٌ حَسَنٌ غَرِيْبٌ .

---

క్షమించడు' అని అన్నాడు. అంటే ఆ వ్యక్తి గర్వంగా అన్నాడు. అహంకారిగా ప్రవర్తించాడు. అందువల్ల అల్లాహ్(త) అతని ఆచరణను రద్దు చేశాడు. పాపాలు చేసేవాడికి పశ్చాత్తాపం చెందే భాగ్యం ప్రసా దించాడు. మరణానికి ముందు ఆవ్యక్తి పశ్చాత్తాపం చెందాడు. అల్లాహ్ (త) అతన్ని క్షమించాడు. ఈ 'హదీసు' వల్ల తెలిసిన విషయం ఏమిటంటే అల్లాహ్(త) కారుణ్యం పట్ల నిరాశ చెందరాదు. ఎందుకంటే అల్లాహ్(త) సర్వశక్తి మంతుడు. పశ్చాత్తాపం చెందకుండానే క్షమించగలడు. అదే విధంగా సత్కర్మల పట్ల గర్వపడరాదు. అల్లాహ్ (త) కు వినయ వినమ్రతలంటే చాలా ఇష్టం. అల్లాహ్ (త)కు గర్వం, అహం కారం అంటే గిట్టదు. పాపం చేసి క్షమాపణ కోరటం మంచిదే. అయితే పుణ్యం చేసి గర్వంగా ప్రవర్తించటం మంచిది కాదు.

49) వివరణ-2336: అంటే నా క్షమాపణ అందరికీ వర్తిస్తుంది. ఎందుకంటే నేను క్షమించేవాడిని, అనంత కరుణామయుడ్ని, అపార కరుణా ప్రదాతను. నాకు సాటి కల్పించటం తప్ప మిగిలిన పాపాలన్నిటినీ నేను క్షమిస్తాను.

2337. (15) [2/723-అపరిశోధితం]

అ'హ్మద్, దారిమి, ఈ 'హదీసు'ను అబూ జ'ర్ కథనంగా ఉల్లేఖించారు.(తిర్మిజి'/ప్రామాణికం, ఏకోల్లేఖనం)

٢٣٣٨ - [ ١٦ ] ( لم تتم دراسته ) (٧٢٣/٢)

وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا عَنْ رَسُوْلِ اللهِ صلى الله عليه و سلم قَالَ: "قَالَ اللهُ تَعَالى: مَنْ عَلِمَ أَنِّيْ ذُوْ قُدْرَةٍ عَلَى مَغْفِرَةِ الذُّنُوْبِ غَفَرْتُ لَهُ وَلَا أُبَالِيْ مَا لَمْ تُشْرِكْ بِيْ شَيْئًا". رَوَاهُ فِيْ شَرْحِ السُّنَّةِ.

2338. (16) [2/723-అపరిశోధితం]

'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచ నాలు, "అల్లాహ్ ఆదేశం: "నేను పాపాలను క్షమించే శక్తి కలిగి ఉన్నానని," తెలిసినవాడిని నేను అతని పాపాలను క్షమిస్తాను. అతను నాకు సాటి కల్పించనంత వరకు నేను అతన్ని ఏమాత్రం కఠినంగా ప్రవర్తించను." (షరహ్సున్నహ్)

٢٣٣٩ - [ ١٧ ] ( لم تتم دراسته ) (٧٢٣/٢)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ لَزِمَ الْاِسْتِغْفَارَ جَعَلَ اللهُ لَهُ مِنْ كُلِّ ضِيْقٍ مَخْرَجًا وَمِنْ كُلِّ هَمٍّ فَرَجًا وَرَزَقَهُ مِنْ حَيْثُ لَا يَحْتَسِبُ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهْ.

2339. (17) [2/723-అపరిశోధితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఇస్తిగ్ఫార్‌లో ఎల్లప్పుడూ నిమగ్నమై ఉండే వాడిని అల్లాహ్ (త) అతని ప్రతి కష్టాన్నీ దూరం చేసివేస్తాడు. దుఃఖాలన్నిటి నుండి విముక్తి ప్రసాదిస్తాడు. అతడు ఊహించని దిక్కునుండి అతనికి ఉపాధి ప్రసాదిస్తాడు."[50] (అ'హ్మద్, అబూ దావూద్, ఇబ్నె మాజహ్)

٢٣٤٠ - [ ١٨ ] ( ضعيف ) (٧٢٣/٢)

وَعَنْ أَبِيْ بَكْرٍ الصِّدِّيْقِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا أَصَرَّ مَنِ اسْتَغْفَرَ وَإِنْ عَادَ فِي الْيَوْمِ سَبْعِيْنَ مَرَّةً". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ.

50) వివరణ-2339: ఇస్తి'గ్ఫార్‌కి చాలా ప్రాధాన్యత ఉంది. అల్లాహ్ (త) దీని ద్వారా కష్టాలనూ ఆపదలను, దుఃఖాలను దూరం చేస్తాడు. దుఃఖం విచారం నుండి విముక్తి ప్రసాదిస్తాడు. ఇంకా అనంత ఉపాధిని ప్రసాదిస్తాడు. ఖుర్ఆన్ మజీద్‌లో ఇలా మార్గాన్ని చూపుతాడు, ఇంకా వారు ఊహించని వైపునుండి ఉపాధి ప్రసాదిస్తాడు. అదేవిధంగా అల్లాహ్‌ను నమ్ముకున్న వారికి అల్లాహ్ (త)యే చాలు.

2340. (18) [2/723-బలహీనం]

అబూ బకర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "చేసిన ప్రతిపాపం తర్వాత ఇస్తి'గ్ఫార్ చేసినవాడు పాపాలను అలవాటుగా చేసుకోలేదు, అంటే పాపాలు చేసి నప్పుడల్లా ఇస్తి'గ్ఫార్ చేసేవాడు పాపాలను అంటిపెట్టుకొని ఉండలేదు. అతడు రోజుకు 70 సార్లు పాపాలు చేసినా సరే.[51] (తిర్మిజి', అబూ దావూద్)

٢٣٤١ - [ ١٩ ] ( حسن ) (٧٢٤/٢)

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "كُلُّ بَنِيْ آدَمَ خَطَّاءٌ وَخَيْرُ الْخَطَّائِيْنَ التَّوَّابُوْنَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ وَالدَّارِمِيُّ.

2341. (19) [2/724-ప్రామాణికం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ప్రతి మానవుడు అపరాధాలు చేసేవాడే. అపరాధుల్లో అందరి కంటే మంచివాడు, పాపాలు చేసిన తర్వాత పశ్చాత్తాప పడే వాడు. (తిర్మిజి', ఇబ్నె మాజహ్, దారమి)

٢٣٤٢ - [ ٢٠ ] ( لم تتم دراسته ) (٧٢٤/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ الْمُؤْمِنَ إِذَا أَذْنَبَ كَانَتْ نُكْتَةٌ سَوْدَاءُ فِيْ قَلْبِهِ فَإِنْ تَابَ وَاسْتَغْفَرَ صَقِلَ قَلْبُهُ. وَإِنْ زَادَ زَادَتْ حَتَّى تَعْلُوْ قَلْبَهُ فَذَلِكُمْ الرَّانُ الَّذِيْ ذَكَرَ اللهُ تَعَالى (كَلَّا بَلْ رَانَ عَلَى قُلُوْبِهِمْ مَا كَانُوْا يَكْسِبُوْنَ، ٨٣: ١٤) رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ. وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ حَسَنٌ صَحِيْحٌ.

2342. (20) [2/724-అపరిశోధితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "విశ్వాసి అయిన దాసుడు పాపానికి పాల్పడితే అతని హృదయంపై ఒక నల్లని మచ్చ ఏర్పడుతుంది. ఒక వేళ అతడు క్షమాపణ, పశ్చాత్తాపం చెందితే ఆ మచ్చ తొలగి పోతుంది. ఒకవేళ అనేక పాపాలు చేసి పశ్చాత్తాపం చెందక పోతే అతని హృదయంపై నల్లని మచ్చలు ఏర్పడతాయి. చివరికి హృదయం నిండా వ్యాపిస్తాయి. అల్లాహ్ (త) ఖుర్ఆన్‌లో పేర్కొన్న ఆ తుప్పు ఇదే: "అలా కాదు వాస్తవానికి వారి హృదయాలకు, వారి (దుష్ట) కార్యాల తుప్పు పట్టింది.." (అల్ ముతఫ్ఫిఫీన్, **83:14**). (అ'హ్మద్, తిర్మిజి' / ప్రామాణికం-దృఢం, ఇబ్నె మాజహ్)

51) వివరణ-2340: అల్లాహ్‌కు ఇస్తి'గ్ఫార్ అంటే చాలా ఇష్టం. పాపం చేసి క్షమాపణ కోరేవాడు పాపం చేయనట్టే. పాపం చేసి పశ్చాత్తాపం చెందిన వ్యక్తి పాపం చేయనట్టే.

٢٣٤٣ - [ ٢١ ] ( لم تتم دراسته ) (٧٢٤/٢)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ اللهَ يَقْبَلُ تَوْبَةَ الْعَبْدِ مَا لَمْ يُغَرْغِرْ". رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ.

2343. (21) [2/724-అపరిశోధితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, అంతిమ ఘడియలు దాపురించనంత వరకు అల్లాహ్(త) తన దాసుని పశ్చాత్తాపాన్ని స్వీకరిస్తూనే ఉంటాడు.[52] (తిర్మిజి', ఇబ్నె మాజహ్)

٢٣٤٤ - [ ٢٢ ] ( ضعيف ) (٧٢٤/٢)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ الشَّيْطَانَ قَالَ: "وَعِزَّتِكَ يَا رَبِّ لَا أَبْرَحُ أُغْوِيْ عِبَادَكَ مَا دَامَتْ أَرْوَاحُهُمْ فِيْ أَجْسَادِهِمْ". فَقَالَ الرَّبُّ عَزَّوَجَلَّ: "وَعِزَّتِيْ وَجَلَالِيْ وَ ارْتِفَاعِ مَكَانِيْ لَا أَزَالُ أَغْفِرُ لَهُمْ مَا اسْتَغْفَرُوْنِيْ" رَوَاهُ أَحْمَدُ.

2344. (22) [2/724-బలహీనం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "షై'తాన్, 'ఓ అల్లాహ్ (త)! నీ గౌరవం సాక్షి! నీ దాసులను ఎల్లప్పుడూ మార్గభ్రష్టత్వానికి గురిచేస్తూ ఉంటాను. వారి ఆత్మలు వారి శరీరాల్లో ఉన్నంతవరకు,'' అని అన్నాడు. అల్లాహ్ (త) కూడా "నా గౌరవం, గొప్పతనం సాక్షి! నా దాసులు నన్ను క్షమాపణ కోరుతున్నంత వరకు నేను వారిని క్షమిస్తూఉంటాను.''. అని ఆదేశించాడు. (అ'హ్మద్)

٢٣٤٥ - [ ٢٣ ] ( لم تتم دراسته ) (٧٢٥/٢)

وَعَنْ صَفْوَانَ بْنِ عَسَّالٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ اللهَ تَعَالى جَعَلَ بِالْمَغْرِبِ بَابًا عَرْضُهُ مَسِيْرَةُ سَبْعِيْنَ عَامًا لِلتَّوْبَةِ لَا يُغْلَقُ مَا لَمْ تَطْلُعِ الشَّمْسُ مِنْ قِبَلِهِ وَذَلِكَ قَوْلُ اللهِ عَزَّ وَجَلَّ: (يَوْمَ يَأْتِي بَعْضُ آيَاتِ رَبِّكَ لَا يَنْفَعُ نَفْسًا إِيْمَانُهَا لَمْ تَكُنْ آمَنَتْ مِنْ قَبْلُ، ٦: ١٥٨). رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ.

2345. (23) [2/725-అపరిశోధితం]

'సఫ్వాన్ బిన్ 'అస్సాల్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, అల్లాహ్ (త) పడమర వైపు తౌబహ్ ద్వారం నియమించాడు. దాని వెడల్పు 70 సంవత్సరాల ప్రయాణ దూరం.ఈ ద్వారం ఎప్పుడూ తెరచి ఉంటుంది. సూర్యుడు పడమటి దిక్కు నుండి ఉదయించనంతవరకు ఈద్వారం మూసివేయబడదు. తీర్పుదినం వరకు ఈ ద్వారం తెరచి ఉంటుంది. అల్లాహ్ ఆదేశం: ''...నీ ప్రభువు యొక్క కొన్ని (బహిరంగ) నిదర్శనాలు వచ్చేరోజున, పూర్వం విశ్వసించ కుండా ఆ రోజున విశ్వసించిన వ్యక్తికీ, లేదా విశ్వసించి కూడా ఏ మంచినీ సంపాదించుకోని వ్యక్తికీ, తన విశ్వాసం వల్ల (ఆ రోజు) ఏ ప్రయోజనం చేకూరదు...'' (అల్ అన్ఆమ్, **6:158**) (తిర్మిజి', ఇబ్నె మాజహ్).[53]

٢٣٤٦ - [ ٢٤ ] ( لم تتم دراسته ) (٧٢٥/٢)

وَعَنْ مُعَاوِيَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا تَنْقَطِعُ الْهِجْرَةُ حَتَّى تَنْقَطِعَ التَّوْبَةَ وَلَا تَنْقَطِعُ التَّوْبَةُ حَتَّى تَطْلُعَ الشَّمْسُ مِنْ مَغْرِبِهَا". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَالدَّارِمِيُّ.

2346. (24) [2/725-అపరిశోధితం]

ము'ఆవియహ్(ర)కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "తౌబహ్ ముగియనంత వరకు వలసపోవటం ఆగదు. సూర్యుడు పడమటి దిక్కు నుండి ఉదయించనంత వరకు తౌబహ్ ముగియదు.''[54] (అ'హ్మద్, అబూ దావూద్, దారమి)

٢٣٤٧ - [ ٢٥ ] ( لم تتم دراسته ) (٧٢٥/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ رَجُلَيْنِ كَانَا فِيْ بَنِيْ إِسْرَائِيْلَ مُتَحَابَّيْنِ أَحَدُهُمَا مُجْتَهِدٌ لِلْعِبَادَةِ وَالْآخَرُ يَقُوْلُ: مُذْنِبٌ فَجَعَلَ يَقُوْلُ: أَقْصِرْ عَمَّا أَنْتَ فِيْهِ فَيَقُوْلُ خَلِّنِيْ وَرَبِّيْ حَتَّى وَجَدَهُ يَوْمًا عَلَى ذَنْبٍ اسْتَعْظَمَهُ فَقَالَ: أَقْصِرْ فَقَالَ: خَلِّنِيْ وَرَبِّيْ أَبُعِثْتَ عَلَيَّ رَقِيْبًا؟ فَقَالَ: وَاللهِ لَا يَغْفِرُاللهُ لَكَ أَبَدًا وَلَا يُدْخِلُكَ الْجَنَّةَ فَبَعَثَ اللهُ إِلَيْهِمَا مَلَكًا فَقَبَضَ أَرْوَاحَهُمَا فَاجْتَمَعَا عِنْدَهُ. فَقَالَ لِلْمُذْنِبِ: أَدْخُلِ

---

52) వివరణ-2343: అంటే అల్లాహ్ అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అల్లాహ్ (త) తన దాసుని మరణ సమ యం ఆసన్నమయ్యే వరకు తన దాసుని పశ్చాత్తాపాన్ని స్వీక రిస్తూనే ఉంటాడు. అప్పుడు పశ్చాత్తాపంవల్ల ఏమీ లాభం లేదు.

53) వివరణ-2345: ఎందుకంటే అతడు ఇంతకు ముందు విశ్వసించలేదు. అంటే ఈ నిదర్శనాలు ఉద్భవించక ముందు విశ్వసిస్తే అతనికి లాభం చేకూరేది. ఇవి ఉద్భవించిన తరువాత విశ్వసిస్తే ఏమాత్రం లాభం చేకూరదు. ఈ నిదర్శనం అంటే సూర్యుడు పడమటి దిక్కున ఉదయించడం.

54) వివరణ-2346: అంటే వలస వెళ్ళటం తీర్పుదినం వరకు ఉంటుంది. తౌబహ్ కూడా తీర్పుదినం వరకు ఉంటుంది. అంటే సూర్యుడు పడమటి దిక్కు నుండి ఉదయించనంత వరకు ఉంటుంది.

الْجَنَّةَ بِرَحْمَتِيْ. وَقَالَ لِلْآخَرِ: أَتَسْتَطِيْعُ أَنْ تَحْظُرَ عَلَى عَبْدِيْ رَحْمَتِيْ؟ فَقَالَ: لَا يَا رَبِّ. قَالَ: اذْهَبُوْا بِهِ إِلَى النَّارِ". رَوَاهُ أَحْمَدُ

2347. (25) [2/725-అపరిశోధితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "బనీ ఇస్రాయీల్‌లో ఇద్దరు స్నేహితులు ఉండేవారు. వారు ప్రాణస్నేహితులు, వారిలో ఒక మిత్రుడు నిరంతరం ఆరాధనలో నిమగ్నమై ఉండేవాడు. రెండవ స్నేహితుడు పాపాలకు గురయ్యాడు. సజ్జనుడైన స్నేహితుడు తన పాపాత్ముడైన స్నేహితుడ్ని పాపాల నుండి వారించే వాడు. ఇంకా, 'ఓ మిత్రమా! ఇటువంటి పాపాలకు దూరంగా ఉండు,' అని హితబోధ చేసేవాడు. చెడు మిత్రుడు, 'నాకు నా ప్రభువుకు మధ్య రాకు అంటే ఈ వ్యవహారంలో నువ్వు తల దూర్చకు, నేనూ నా ప్రభువు చూసుకుంటాం,' అని అనేవాడు. ఒకరోజు సజ్జనుడైన మిత్రుడు పాపాత్ముడైన మిత్రుణ్ని ఒక మహా పాపం చేస్తూ ఉండగా చూచాడు. ఆ సజ్జనుడు అతడితో ఆ పాపానికి దూరం కమ్మని సలహా ఇచ్చాడు. ఆ చెడుమిత్రుడు, 'నన్ను నా ప్రభువును వదలి వేయి, నువ్వు ఏమైనా నాపై రక్షకుడివా?' అని అన్నాడు. ఇది విని ఆ సజ్జనుడైన వ్యక్తి అల్లాహ్ సాక్షి! అల్లాహ్ (త) నిన్ను ఎన్నడూ క్షమించడు, స్వర్గంలో ప్రవేశింపజేయడు,' అని అన్నాడు. అల్లాహ్ (త) వీరిద్దరి వద్దకు మృత్యు దూతను పంపించాడు. ఆ దూత ఇద్దరి ప్రాణాలు తీసాడు. వీరిద్దరూ అల్లాహ్ (త) వద్ద హాజరయ్యారు. అల్లాహ్ (త) పాపాత్ముడితో, 'నువ్వు నా కారుణ్యం ద్వారా స్వర్గంలో ప్రవేశించు. రెండవ వానితో, 'నువ్వు నా దాసుణ్ణి, నా కారుణ్యం నుండి దూరం చేయగలవా?' అని అన్నాడు. దానికి అతడు, 'ఓ అల్లాహ్ నాకు ఆశక్తి లేదు,' అని అన్నాడు. అప్పుడు అల్లాహ్. 'అతన్ని నరకంలో పడవేయండి,' అని ఆదేశించాడు.[55] (అ'హ్మద్)

٢٣٤٨ - [ ٢٦ ] ( لم تتم دراسته ) (٧٢٥/٢)

وَعَنْ أَسْمَاءَ بِنْتِ يَزِيْدَ قَالَتْ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقْرَأ: (يَا عِبَادِيَ الَّذِيْ أَسْرَفُوْا عَلَى أَنْفُسِهِمْ لَا تَقْنَطُوْا مِنْ رَحْمَةِ اللهِ إِنَّ اللهَ يَغْفِرُ الذُّنُوْبَ جَمِيْعًا ، ٣٩: ٥٣) وَلَا يُبَالِيْ. رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ. وَقَالَ هٰذَا حَدِيْثٌ حَسَنٌ غَرِيْبٌ.

وَفِيْ شَرْحِ السُّنَّةِ يَقُوْلُ : بَدْلَ : يَقْرَأُ.

2348. (26) [2/725-అపరిశోధితం]

అస్మా' బిన్తె య'జీద్ (ర) కథనం: ప్రవక్త (స) ఈ ఆయతును పఠిస్తూ ఉండటం నేను విన్నాను, "ఇలా అను: "స్వయంగా మీకు (మీ ఆత్మలకు) మీరే అన్యాయం చేసుకున్న నా దాసులారా! అల్లాహ్ కారుణ్యంపట్ల నిరాశ చెంద కండి. నిశ్చయంగా, అల్లాహ్ అన్ని పాపాలను క్షమిస్తాడు." [56] (అజ్ జుమర్, **39:53**).(అహ్మద్, తిర్మిజి' / ప్రామాణికం - ఏకోల్లేఖనం)

షరహుస్సున్నహ్ లో 'యఖ్రఉ' కు బదులు 'యఖూలు' అని ఉంది.

٢٣٤٩ - [ ٢٧ ] ( لم تتم دراسته ) (٧٢٦/٢)

وَعَنِ ابْنِ عَبَّاسٍ: فِيْ قَوْلِهِ تَعَالَى: (إِلَّا اللَّمَمَ) قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنْ تَغْفِرُ اللّٰهُمَّ تَغْفِرْ جَمًّا، وَأَيُّ عَبْدٍ لَّكَ لَا أَلَمَّا، رَوَاهُ التِّرْمِذِيُّ. وَقَالَ: هٰذَا حَدِيْثٌ حَسَنٌ صَحِيْحٌ غَرِيْبٌ.

2349. (27) [2/726-అపరిశోధితం]

ఇబ్నె 'అబ్బాస్ కథనం: ఖుర్ఆన్‌లోని, "ఇల్ల ల్లమమ్" ను గురించి వ్యాఖ్యానిస్తూ ప్రవక్త (స), 'ఓ అల్లాహ్! పెద్దపెద్ద పాపాలనే నీవు క్షమిస్తే, చిన్నచిన్న పాపాలను క్షమిండం నీకేమి పెద్దపనికాదు, వాటిని నువ్వు తప్పకుండా క్షమిస్తావు. ఎందుకంటే చిన్న చిన్న పాపాలు చేయని నీ దాసులు ఎవరున్నారు,' అని ప్రార్థించారు.[57] (తిర్మిజి' / ప్రామాణికం. దృఢం. ఏకోల్లేఖనం)

---

55) వివరణ-2347: ఈ సజ్జనుడు గర్వంగా అహంకారంగా ప్రవర్తించి ఉంటాడు. అందువల్లే అతని ఆచరణలు వ్యర్థమయ్యాయి. నరకానికి గురయ్యాడు. అందుకే ఆరాధన అయినా గర్వం అహంకారంతో అయితే మంచిది కాదు. పాపం చేసి పశ్చాత్తాపం చెందితే గర్వం అహంకారం లేకుంటే అది మంచిది. సజ్జనుడికి కొంత కాలానికి నరకంలోనికి పంపి ఆ తర్వాత స్వర్గానికి పంపడం జరుగుతుంది. దీన్ని గురించి కారుణ్య భాగంలో పేర్కొనడం జరుగుతుంది.

56) వివరణ-2348: అంటే పశ్చాత్తాపం ద్వారా పాపాలన్నిటినీ క్షమించివేస్తాడు. అయితే ఆయతులో లేదు, ఇది రద్దయి పోయింది. ప్రవక్త (స) అల్లాహ్ (త) పాపాలన్నిటినీ క్షమిస్తాడని, ఏమాత్రం జంకడని ప్రవచించారు.

57) వివరణ-2349: ఇల్లల్లమమ అనే పదం సూరహ్ నజ్మ్‌లో ఉంది. "...మరియు సత్కార్యాలు చేసినవారికి మంచి ప్రతిఫలం ఇవ్వటానికి, **ఎవరైతే** చిన్న చిన్న పాపాలు తప్ప, పెద్ద పాపాల నుండి మరియు అసహ్యకరమైన పనుల నుండి దూరంగా ఉంటారో వారి

٢٣٥٠ - [ ٢٨ ] ( لم تتم دراسته ) (٧٢٦/٢)

وَعَنْ أَبِيْ ذَرٍّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يَقُوْلُ اللهُ تَعَالَى يَا عِبَادِيْ كُلُّكُمْ ضَالٌّ إِلَّا مَنْ هَدَيْتُ فَاسْأَلُوْنِيْ الْهُدَي أَهْدِكُمْ وَكُلُّكُمْ فُقَرَاءُ إِلَّا مَنْ أَغْنَيْتُ فَاسْأَلُوْنِيْ أَرْزُقْكُمْ وَكُلُّكُمْ مُذْنِبٌ إِلَّا مَنْ عَافَيْتُ فَمَنْ عَلِمَ مِنْكُمْ أَنِّيْ ذُوْ قُدْرَةٍ عَلَى الْمَغْفِرَةِ فَاسْتَغْفَرَنِيْ غَفَرْتُ لَهُ وَلَا أُبَالِيْ وَلَوْ أَنَّ أَوَّلَكُمْ وَآخِرَكُمْ وَحَيَّكُمْ وَمَيِّتَكُمْ وَرَطْبَكُمْ وَيَابِسَكُمُ اجْتَمِعُوْا عَلَى أَتْقَى قَلْبِ عَبْدٍ مِّنْ عِبَادِيْ مَا زَادَ فِيْ مُلْكِيْ جَنَاحَ بَعُوْضَةٍ وَلَوْ أَنَّ أَوَّلَكُمْ وَآخِرَكُمْ وَحَيَّكُمْ وَمَيِّتَكُمْ وَرَطْبَكُمْ وَيَابِسَكُمُ اجْتَمِعُوْا عَلَى أَشْقَى قَلْبِ عَبْدٍ مِّنْ عِبَادِيْ مَا نَقَصَ ذَلِكَ مِنْ مُلْكِيْ جَنَاحَ بَعُوْضَةٍ. وَلَوْ أَنَّ أَوَّلَكُمْ وَآخِرَكُمْ وَحَيَّكُمْ وَمَيِّتَكُمْ وَرَطْبَكُمْ وَيَابِسَكُمُ اجْتَمِعُوْا فِيْ صَعِيْدٍ وَّاحِدٍ فَسَأَلَ كُلُّ إِنْسَانٍ مِّنْكُمْ مَا بَلَغَتْ أُمْنِيَّتُهُ فَأَعْطَيْتُ كُلَّ سَائِلٍ مِّنْكُمْ مَا نَقَصَ ذَلِكَ مِنْ مُلْكِيْ إِلَّا كَمَا لَوْ أَنَّ أَحَدُكُمْ مَرَّ بِالْبَحْرِ فَغَمَسَ فِيْهِ إِبْرَةً ثُمَّ رَفَعَهَا ذَلِكَ بِأَنِّيْ جَوَّادٌ مَاجِدٌ أَفْعَلُ مَا أُرِيْدُ عَطَائِيْ كَلَامٌ وَعَذَابِيْ كَلَامٌ إِنَّمَا أَمْرِيْ لِشَيْءٍ إِذَا أَرَدْتُ أَنْ أَقُوْلَ لَهُ (كُنْ فَيَكُوْنُ، ٢: ١١٧). رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ.

2350. (28) [2/726-అపరిశోధితం]

అబూ జ'ర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం: అల్లాహ్ ఆదేశం: "ఓ నా దాసులారా! మీరంతా మార్గభ్రష్టులే. కాని నేను మార్గదర్శక భాగ్యం ప్రసాదించిన వాడు తప్ప.'' కనుక మీరు నన్ను మార్గదర్శకత్వం అర్థించండి. నేను మీకు మార్గ దర్శకత్వం ప్రసాదిస్తాను. మీరందరూ దరిద్రులే. కాని నేను ధనసంపదలు ప్రసాదించిన వాడు తప్ప. కనుక మీరు ధన సంపదలకు నన్ను అడగండి. నేను మీకు ధనసంపదలు ప్రసాదిస్తాను. మీకు ఉపాధి ప్రసాదిస్తాను. మీరంతా పాపాత్ములే. కాని నేను పాపాల నుండి రక్షించి క్షేమం ప్రసాదించినవాడుతప్ప. నేను క్షమించే శక్తి, విముక్తి ప్రసాదించే శక్తి కలిగి ఉన్నానని తెలిసి నన్ను క్షమాపణ కోరితే నేనతన్ని క్షమించివేస్తాను. నేనేమీ అలక్ష్యం చేయను. ఒకవేళ మీలోని పూర్వీకులు, రానున్నవారు సజీవులు, మృతులు, మీ యువకులు, ముసలివాళ్ళు అందరూ అందరికంటే ఉత్తములు, దైవభీతి పరులుగా మారిపోతే దైవభీతిపరుని హృదయంలా అయిపోతే, మీ అందరి పుణ్యం నా సామ్రాజ్యంలో ఒక్క దోమ రెక్కంత కూడా లాభం చేకూర్చ లేదు. దానివల్ల నా సామ్రాజ్యానికి ఎటువంటి లాభం చేకూరదు. అదేవిధంగా మీలోని పూర్వీకులు, ముందు తరాల వారు సజీవులు నిర్జీవులు, స్త్రీలు, పురుషులు అందరూ పాపాత్ములైతే, అంటే షై'తాన్‌లా అయిపోతే నా సామ్రా జ్యానికి దోమ రెక్కంత నష్టం కూడా జరగదు. ఒకవేళ మీ పూర్వీకులు రాబోయే సంతతి, మీ మృతులు సజీవులు, స్త్రీలు పురుషులు, యువకులు, వృద్ధులు అందరూ ఒక మైదానంలో నిలబడి ప్రతి ఒక్కరు తాను కోరినంత నన్ను అడిగితే, నేను ప్రతి ఒక్కరు కోరినంత ఇచ్చివేస్తే, నా సామ్రాజ్యంలో ఏమాత్రం లోటు రాదు. మీలో ఎవరైనా సముద్రంలో సూది ముంచితే, సూదికి తగిలిన నీరంత తప్ప సముద్రంలో ఏమాత్రం లోటు రాదు. ఈ విధంగా సృష్టితాల కోరికల ప్రకారం ఇచ్చివేసినా నా నిధుల్లో ఏమాత్రం కొరతరాదు. ఇలా ఎందుకంటే నేను చాలా దాతృత్వం గలవాణ్ణి. అధికంగా ప్రసాదించేవాణ్ని, కోరింది చేసేవాణ్ని. నేను ఇవ్వటానికి కేవలం ఆజ్ఞ చాలు, నేను శిక్షించటానికి కేవలం ఆజ్ఞ చాలు: "నేనేదైనా చేయదలిస్తే కేవలం, 'అయిపో' అంటాను. అంతే అది అయిపోతుంది.'' (అల్ బఖరహ్, **2:117**). (అ'హ్మద్, తిర్మిజి', ఇబ్నె మాజహ్)

٢٣٥١ - [ ٢٩ ] ( لم تتم دراسته ) (٧٢٧/٢)

وَعَنْ أَنَسٍ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم أَنَّهُ قَرَأَ(...هُوَ أَهْلُ التَّقْوَى وَأَهْلُ الْمَغْفِرَةِ، ٧٤: ٥٦) قَالَ: قَالَ رَبُّكُمْ أَنَا أَهْلُ أَنْ أُتَّقَى فَمَنِ اتَّقَانِيْ فَأَنَا أَهْلُ أَنْ أَغْفِرَ لَهُ". رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ وَالدَّارِمِيُّ.

2351. (29) [2/727-అపరిశోధితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ఈ ఆయతు పఠించారు: "అంటే ఆయనే (అల్లాహ్ యే) భయ భక్తులకు అర్హుడు మరియు ఆయనే క్షమాపణకు యజమాని." (అల్ ముదస్సిర్, **74:56**). ప్రవక్త (స)

కొరకు, నిశ్చయంగా, నీ ప్రభువు క్షమాపణ పరిధి చాలా విశాలమైనది..." (అన్‌నజ్మ్, **53:31-32**) - అంటే దీని అర్థం పెద్ద పెద్ద పాపాలకు దూరంగా ఉంటే చిన్న చిన్న పాపాలను అల్లాహ్ (త) క్షమించివేస్తాడు. అయితే చిన్న చిన్న పాపాల నుండి తప్పించుకోవడం చాలా కష్టం. చివరికి ప్రవక్తల వల్ల కూడా చిన్న చిన్న పాపాలు జరిగిపోయాయి. అందువల్లే ప్రవక్త (స) ''చిన్న చిన్న పాపాల నుండి ఎవరు తప్పించుకున్నారు,'' అని అన్నారు. ఈ కవిత్వం ఉమయ్య బిన్ అబీ సల్త్‌ది. ఇతడు ఇస్లామ్ కాలాన్ని కూడా పొందాడు. కాని ఇస్లామ్ స్వీకరించలేదు.

ఇలా అన్నారు, "అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు: 'నే నెలాంటి వాడినంటే నాకు సాటికల్పించడానికి దూరంగా ఉండాలి. షిర్క్‌కు దూరంగా ఉండాలి. షిర్క్ నుండి తప్పించుకున్నవాడిని నేను క్షమిస్తాను, విముక్తి ప్రసాదిస్తాను.[58] (తిర్మిజి', ఇబ్నె మాజహ్, దారమి)

٢٣٥٢ - [ ٣٠ ] ( لم تتم دراسته ) (٧٢٧/٢)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: إِنْ كُنَّا لَنَعُدُّ لِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فِيْ الْمَجْلِسِ يَقُوْلُ: "رَبِّ اغْفِرْ لِيْ وَتُبْ عَلَيَّ إِنَّكَ أَنْتَ التَّوَّابُ الْغَفُوْرُ" مِائَةَ مَرَّةٍ. رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهُ.

2352. (30) [2/727-అపరిశోధితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ఏ సభలో ఉన్నా, అక్కడ ఇస్తి'గ్ఫార్ చేసేవారు. మేము ప్రవక్త (స) ఇస్తి'గ్ఫార్‌ను 100 సార్లు లెక్క పెట్టే వాళ్ళం. "రబ్బి'గ్ఫిర్ లీ వతుబ్ అలయ్య ఇన్నక అన్తత్తవ్వాబుల్ 'గఫూర్." - 'ఓ నా ప్రభూ! నన్ను క్షమించు ఇంకా నా పశ్చాత్తాపం స్వీకరించు. నీవే తౌబహ్ స్వీకరించే వాడవు, నీవే క్షమించేవాడవు.' (అ'హ్మద్, తిర్మిజి', అబూ దావూద్, ఇబ్నె మాజహ్)

٢٣٥٣ - [ ٣١ ] ( لم تتم دراسته ) (٧٢٧/٢)

وَعَنْ بِلَالِ بْنِ يَسَارِ بْنِ زَيْدٍ مَوْلَى النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: حَدَّثَنِيْ أَبِيْ عَنْ جَدِّيْ أَنَّهُ سَمِعَ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: مَنْ قَالَ: "أَسْتَغْفِرُاللهَ الَّذِيْ لَا إِلَهَ إِلَّا هُوَالْحَيُّ الْقَيُّوْمَ وَأَتُوْبُ إِلَيْهِ" غُفِرَ لَهُ. وَإِنْ كَانَ قَدْ فَرَّمِنَ الزَّحْفِ. رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ لَكِنَّهُ عِنْدَ أَبِيْ دَاوُدَ هَلَالُ بْنِ يَسَارٍوَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ.

2353. (31) [2/727-అపరిశోధితం]

బిలాల్ బిన్ యసార్ బిన్ 'జైద్ (ర) కథనం: నాకు మా నాన్నగారు తెలిపారు, అతనికి వారి నాన్న గారు తెలిపారు. అతడు ప్రవక్త (స)ను ఇలా అంటూ ఉండగా విన్నారు, ఎవరైనా, "*అస్త'గ్ఫిరుల్లాహల్లజీ లా ఇలాహ ఇల్లాహువల్ 'హయ్యుల్ ఖయ్యూము వ అతూబు ఇలైహి,*" - ' నేను అల్లాహ్ ను క్షమాపణకోరు తున్నాను, ఆయన తప్ప ఆరాధ్యులెవ్వరూ లేరు, ఆయన సజీవుడు, శాశ్వితుడు, ఇంకా నేను ఆయన సన్నిధిలో పశ్చాత్తాపం చెందుతున్నాను,' పఠిస్తే అతని పాపాలన్నీ తొలగిపోతాయి. ఒకవేళ అతడు జిహాద్ నుండి పారిపోవటానికి సిద్ధపడినాసరే.[59] (తిర్మిజి' / ఏకోల్లేఖనం, అబూ దావూద్)

## మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

٢٣٥٤ - [ ٣٢ ] ( لم تتم دراسته ) (٧٢٧/٢)

عَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ اللهَ عَزَّ وَجَلَّ لَيَرْفَعُ الدَّرَجَةَ لِلْعَبْدِ الصَّالِحِ فِيْ الْجَنَّةِ فَيَقُوْلُ: "يَا رَبِّ أَنَّي لِيْ هَذِهِ؟" فَيَقُوْلُ: بِاسْتِغْفَارِ وَلَدِكَ لَكَ. رَوَاهُ أَحْمَدُ.

2354. (32) [2/727-అపరిశోధితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, అల్లాహ్ (త) స్వర్గంలో స్వర్గవాసి తరగతిని ఉన్నతం చేస్తాడు. అప్పుడు ఆ దాసుడు అల్లాహ్ (త)ను, 'ఓ అల్లాహ్ (త) నా తరగతి ఎందుకు ఇంత ఉన్నతం చేయ బడింది, నేనెలా ఈ స్థానానికి చేరుకున్నాను,' అని ప్రశ్నిస్తాడు. అప్పుడు అల్లాహ్ (త), 'నీ కుమారుని ఇస్తి'గ్ఫార్‌వల్ల,'అని సమాధానం ఇస్తాడు.[60] (అ'హ్మద్)

٢٣٥٥ - [ ٣٣ ] ( لم تتم دراسته ) (٧٢٨/٢)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا الْمَيِّتُ فِيْ الْقَبْرِإِلَّا كَالْغَرِيْقِ الْمُتَغَوِّثِ يَنْتَظِرُدَعْوَةً تَلْحَقُهُ مِنْ أَبٍ أَوْ أُمٍّ أَوْ أَخٍ أَوْ صَدِيْقٍ فَإِذَا لَحِقَتْهُ كَانَ أَحَبَّ إِلَيْهِ مِنَ الدُّنْيَا وَمَا فِيْهَا وَإِنَّ اللهَ تَعَالى لَيُدْخِلُ عَلَى أَهْلِ الْقُبُوْرِمِنْ دُعَاءِ أَهْلِ الْأَرْضِ أَمْثَالَ الْجِبَالِ وَإِنَّ هَدُيَةَ الْأَحْيَاءِ إِلَى الْأَمْوَاتِ الْاِسْتِغْفَارُ لَهُمْ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ شُعَبِ الْإِيْمَانِ.

2355. (33) [2/728-అపరిశోధితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "సమాధిలో మృతుడు నీటిలో మునిగి పోయిన వాడిలా, అర్థిస్తున్నవాడిలా, ఎవరైనా చేయి

---

58) వివరణ-2351: ఇది సూరహ్ ముద్దస్సిర్ (**74:54-56**) చివరి ఆయతులు. దీనికి ముందు అల్లాహ్ (త) ఇలా ఆదేశిస్తున్నాడు, "**అలాకాదు**! నిశ్చయంగా, ఇది (ఈ ఖుర్ఆన్) ఒక హితోపదేశం. **కావున** కోరినవాడు దీని నుండి హితబోధ గ్రహించవచ్చు. **కాని** అల్లాహ్ కోరితే తప్ప, వీరు దీనినుండి హితబోధ గ్రహించలేరు. ఆయనే (అల్లాహ్ యే) భయభక్తులకు అర్హుడు మరియు ఆయనే క్షమించే అర్హత గలవాడు.'

59) వివరణ-2353: యుద్ధం నుండి, జిహాద్ నుండి పారి పోవడం మహా పాపం. కాని ఈ దు'ఆ పఠించటం వల్ల ఆ మహా పాపం కూడా తొలగిపోతుంది.

60) వివరణ-2354: సంతానం తమ తల్లిదండ్రుల కొరకు ప్రార్థిస్తే, అల్లాహ్ (త) ఆ దు'ఆ ఫలితంగా వారి స్థానాలను ఉన్నతం చేస్తాడు.

పట్టుకొని తీస్తారని ఎదురుచూస్తున్న వాడిలా ఉంటాడు. అదేవిధంగా సమాధిలో మృతుడు తన బంధువులు సోదరులు, తండ్రి తల్లి, మిత్రులు, స్నేహితులు మొదలైన వారి ప్రార్థనల కొరకు ఎదురు చూస్తూ ఉంటాడు. ఎవరైనా ప్రార్థిస్తే అది మృతునికి చేరుతుంది. అతనికి ప్రాపంచిక కాంక్షలన్నిటికంటే ప్రియమైనదిగా ఉంటుంది. ఇంకా అల్లాహ్ (త) సమాధివాసులకు సజీవుల దు'ఆకు చాలా అధికంగా అంటే కొండంత పుణ్యం ప్రసాదిస్తాడు. ఇది సజీవుల తరఫున మృతులకు ఈ ఇస్తి'గ్ఫార్ చాలా ఉన్నతమైన కానుక." (బైహఖీ-ష'అబిల్ ఈమాన్)

٢٣٥٦ - [ ٣٤ ] ( لم تتم دراسته ) (٧٢٨/٢)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ بُسْرٍقَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "طُوْبٰى لِمَنْ وَجَدَ فِيْ صَحِيْفَتِهِ اسْتِغْفَارًا كَثِيْرًا". رَوَاهُ ابْنُ مَاجَهُ وَ رَوَى النَّسَائِيُّ فِيْ "عَمَلِ يَوْمٍ وَّلَيْلَةٍ."

2356. (34) [2/728-అపరిశోధితం]

'అబ్దుల్లాహ్ బిన్ బుస్ర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "తీర్పుదినంనాడు తన ఆచరణల పట్టికలో అత్యధికంగా ఇస్తిగ్ఫార్‌ను పొందినవాడే అదృష్ట వంతుడు, శుభకరుడు." (ఇబ్నె మాజహ్, నసాయి')

٢٣٥٧ - [ ٣٥ ] ( لم تتم دراسته ) (٧٢٨/٢)

وَعَنْ عَائِشَةَ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ يَقُوْلُ: "اَللّٰهُمَّ اجْعَلْنِيْ مِنَ الَّذِيْنَ إِذَا أَحْسَنُوْا اسْتَبْشَرُوْا وَإِذَا أَسَاؤُوْا اسْتَغْفَرُوْا". رَوَاهُ ابْنُ مَاجَهُ وَالْبَيْهَقِيُّ فِيْ الدَّعْوَاتِ الْكَبِيْرِ.

2357. (35) [2/728-అపరిశోధితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త ఇలా ప్రవచించే వారు, "ఓ నా ప్రభూ! పుణ్యంచేసి సంతోషించే, చెడుచేసి క్షమాపణ కోరేవారిలో నన్ను చేర్చు." (ఇబ్నె మాజహ్, బైహఖీ-ద'అవాతిల్ కబీర్)

٢٣٥٨ - [ ٣٦ ] ( صحيح ) (٧٢٨/٢)

وَعَنِ الْحَارِثِ بْنِ سُوَيْدٍ قَالَ: حَدَّثَنَا عَبْدُ اللهِ بْنِ مَسْعُوْدٍ حَدِيْثَيْنِ: أَحَدُ هُمَا عَنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم وَالْآخَرُ عَنْ نَّفْسِهِ قَالَ: إِنَّ الْمُؤْمِنَ يَرَى ذُنُوْبَهُ كَأَنَّهُ قَاعِدٌ تَحْتَ جَبَلٍ يَخَافُ أَنْ يَّقَعَ عَلَيْهِ وَإِنَّ الْفَاجِرَ يَرَى ذُنُوْبَهُ كَذُبَابٍ مَرَّعَلَى أَنْفِهِ. فَقَالَ بِهِ هٰكَذَا أَيْ بِيَدِهِ فَذَبَّهُ عَنْهُ. ثُمَّ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "للهُ أَفْرَحُ بِتَوْبَةِ عَبْدِهِ الْمُؤْمِنِ مِنْ رَجُلٍ نَزَلَ فِيْ أَرْضٍ دَوِيَّةٍ مُهْلِكَةٍ مَّعَهُ رَاحِلَتُهُ عَلَيْهَا طَعَامُهُ وَشَرَابُهُ فَوَضَعَ رَأْسَهُ فَنَامَ نَوْمَةً فَاسْتَيْقَظَ وَقَدْ ذَهَبَتْ رَاحِلَتَهُ فَطَلَبَهَا حَتّٰى إِذَا اشْتَدَّ عَلَيْهِ الْحَرُّ وَالْعَطَشُ أَوْ مَا شَاءَ اللهُ قَالَ: أَرْجِعُ إِلَى مَكَانِيْ الَّذِيْ كُنْتُ فِيْهِ فَأَنَامَ حَتّٰى أَمُوْتَ فَوَضَعَ رَأْسَهُ عَلَى سَاعِدِهِ لِيَمُوْتَ فَاسْتَيْقَظَ فَإِذَا رَاحِلَتُهُ عِنْدَهُ عَلَيْهَا زَادَهُ وَشَرَابُهُ فَاللهِ أَشَدُّ فَرَحًا بِتَوْبَةِ الْعَبْدِ الْمُؤْمِنِ مِنْ هٰذَا بِرَاحِلَتِهِ وَزَادَهُ". رَوَى مُسْلِمٌ الْمَرْفُوْعَ إِلَى رَسُوْلِ صلى الله عليه وسلم مِنْهُ فَحَسَبُ ورَوَى الْبُخَارِيُّ اَلْمَوْقُوْفَ عَلَى ابْنِ مَسْعُوْدٍ أَيْضًا.

2358. (36) [2/728-దృఢం]

'హారిస్' బిన్ సువైద్ (ర) కథనం: 'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ మాకు రెండు 'హదీసు'లు తెలిపారు. ఒకటి ప్రవక్త (స) ద్వారా తెలిపారు. రెండవది తన తరఫునుండి చెప్పారు. అవేమిటంటే, ఆయన ఇలా అన్నారు, "విశ్వాసి తన పాపాలను ఒక పెద్ద కొండలా దాని క్రింద కూర్చున్నట్టు. ఆ కొండ తనపై ఎక్కడ పడుతుందోనని భయపడతాడు, పాపాత్ముడు దుర్మార్గుడు తన పాపాలను తన ముక్కుపై ఈగ వాలినట్లు దాన్ని చేత్తో దులుపుకున్నట్లు భావిస్తాడు. ఆ తరువాత ప్రవక్త (స)ను ఇలా అంటూ ఉండగా నేను విన్నానని అన్నారు, "అల్లాహ్ (త) తన దాసుని పశ్చాత్తాపం పట్ల ఆ వ్యక్తికంటే అధికంగా సంతోషిస్తాడు. ఎవడైతే ఒక ఎడారి ప్రాంతంలో అడవిలాంటి బంజరు భూమిపై వెళ్తున్నాడు. అతనితో పాటు అతని వాహనం కూడా ఉంది. వాహనంపై అన్నపానీయాలు కూడా ఉన్నాయి. అతడు అక్కడ దిగి విశ్రాంతి తీసుకుంటూ నిద్ర పోయాడు. ఆ తరువాత మేల్కొనేసరికి అతని వాహనం అతనికి కనబడ లేదు. ఎక్కడికో వెళ్ళిపోయింది. దాన్ని వెదకడానికి బయలుదేరాడు. దాన్నివెదుకుతూ అలసి పోయాడు. వాతావరణం చాలా వేడిగా ఉంది. ఆకలి, దాహం వేస్తున్నాయి. అల్లాహ్(త) కోరింది జరిగింది, కష్టాలు కూడా వచ్చాయి. అతడు తన మనసులో బయలుదేరిన చోటికే బయలుదేరుతానని, అక్కడే పడుకుంటానని చివరికి అక్కడే చచ్చిపోతానని నిశ్చయించుకొని అక్కడికి తిరిగి వచ్చి తలను తన చేతిపై పెట్టుకొని చనిపోదామని నిద్రపోతాడు. అతడు నిద్రపోయాడు. మళ్ళీ మేల్కొని లేచి చూస్తే, పోయిన అతని వాహనం అతని తలవద్ద నిలబడి ఉంది. దానిపై అతని అన్నపానీయాలన్నీ ఉన్నాయి. దాన్ని చూచి అతడు

చాలా సంతోషించాడు." విశ్వాసి పశ్చాత్తాపం వల్ల అల్లాహ్(త)కు ఆ వ్యక్తి కంటే ఎక్కువ సంతోషం కలుగుతుంది. (ముస్లిమ్-ప్రవక్త ప్రోక్తం, బు'ఖారి-సహచరుని ప్రోక్తం)

٢٣٥٩ - [ ٣٧ ] ( لم تتم دراسته ) (٧٢٩/٢)

وَعَنْ عَلِيٍّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ اللهَ يُحِبُّ الْعَبْدَ الْمُؤْمِنَ الْمُفَتَّنَ التَوَّابَ". رواه أَحْمَدُ.

2359. (37) [2/729-అపరిశోధితం]

'అలీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, అల్లాహ్ (త) అధికంగా క్షమాపణ కోరే పాపాత్ముడైన విశ్వాస దాసున్ని, అధికంగా ప్రేమిస్తాడు. (అ'హ్మద్)

٢٣٦٠ - [ ٣٨ ] ( لم تتم دراسته ) (٧٢٩/٢)

وَعَنْ ثَوْبَانَ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "مَا أُحِبُّ أَنَّ لِيْ الدُّنْيَا بِهَذِهِ الْآيَةِ (يَا عِبَادِيَ الَّذِيْنَ أَسْرَفُوْا عَلَى أَنْفُسِهِمْ لَا تَقْنَطُوْا، ٣٩: ٥٣)". فَقَالَ رَجُلٌ: فَمَنْ أَشْرَكَ؟ فَسَكَتَ النَّبِيُّ صلى الله عليه وسلم. ثُمَّ قَالَ: "أَلَا وَمَنْ أَشْرَكَ" ثَلَاثَ مَرَّاتٍ . رواه أَحْمَدُ

2360. (38) [2/729-అపరిశోధితం]

సౌ'బాన్ (ర) కథనం: ప్రవక్త (స) ను ఇలా అంటూ ఉండగా నేను విన్నాను. " ఇలా అను: 'స్వయంగా మీకు (మీ ఆత్మలకు) మీరే అన్యాయం చేసుకున్న నా దాసులారా! అల్లాహ్ కారుణ్యంపట్ల నిరాశ చెందకండి. నిశ్చయంగా, అల్లాహ్ అన్ని పాపాలను క్షమిస్తాడు... ' " (అజ్ జుమర్, **39:53**). ఇది నాకు ప్రపంచం లోని అన్నిటికంటే ఎంతో ప్రీతికరమైనది. ఒక వ్యక్తి, 'ఓ అల్లాహ్ ప్రవక్త, షిర్క్ చేసిన వారుకూడా క్షమించబడతారా?' అని ప్రశ్నించాడు. ప్రవక్త (స) దైవవాణి కొరకు ఎదురుచూస్తూ మౌనం వహించారు. దైవవాణి వచ్చింది. ప్రవక్త (స) ఇలా అన్నారు, "వినండి, షిర్క్ చేసినవారు కూడా" ఈ విధంగా మూడుసార్లు పలికారు.[61] (అ'హ్మద్)

61) వివరణ-2360: అల్లాహ్ (త) మహా క్షమాగుణం కలవాడు, తౌబహ్ ద్వారా పాపాలన్నిటినీ క్షమిస్తాడు. అందు వల్ల ఆయన క్షమాసాగరం పట్ల నిరాశ చెందరాదు. 'అలీ (ర) ఒక పద్యం పఠించారు. దాని అర్థం, "ఓ పాపాత్ముడా దైవకారుణ్యం పట్ల నిరాశచెందకు, ఎందుకంటే అల్లాహ్ క్షమించేవాడు, దయామయుడు, ఆహార సామాగ్రి లేకుండా ప్రయాణం చేయకు. ఎందుకంటే మార్గం చాలా ప్రమాదకరమైనది.

٢٣٦١ - [ ٣٩ ] ( لم تتم دراسته ) (٧٢٩/٢)

وَعَنْ أبي ذر قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ اللهَ تَعَالَى لَيَغْفِرُ لِعَبْدِهِ مَا لَمْ يَقَعِ الْحِجَابُ". قَالُوْا: يَا رَسُوْلَ اللهِ وَمَا الْحِجَابُ؟ قَالَ: "أَنْ تَمُوْتَ النَّفْسُ وَهِيَ مُشْرِكَةٌ". رَوَى الْأَحَادِيْثُ الثَّلَاثَةُ أَحْمَدُ وَرَوَى الْبَيْهَقِيُّ الْأَخِيْرَ فِيْ كِتَابِ الْبَعْثِ وَالنُّشُوْرِ.

2361. (39) [2/729-అపరిశోధితం]

అబూ జ'ర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ (త) తన దాసుని పాపాలను క్షమిస్తూ ఉంటాడు. దాసునికి దైవకారుణ్యానికి మధ్య తెర అడ్డురానంత వరకు. ప్రవక్త అనుచరులు, 'ఆ తెర ఏమిటి' అని విన్నవించుకున్నారు. ప్రవక్త (స), 'షిర్క్ స్థితిలో మరణించటం,' అని అన్నారు. ఈ మూడు 'హదీసు'లను అ'హ్మద్ పేర్కొన్నారు. ఈ చివరి 'హదీసు'ను బైహఖీ, కితాబుల్ బ'అసివన్నుషూర్ లో పేర్కొన్నారు.

٢٣٦٢ - [ ٤٠ ] ( لم تتم دراسته ) (٧٢٩/٢)

وَعَنْهُ قَالَ : قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ لَقِيَ اللهَ لَا يَعْدِلُ بِهِ شَيْئًا فِيْ الدُّنْيَا ثُمَّ كَانَ عَلَيْهِ مِثْلَ جِبَالٍ ذُنُوْبٌ غَفَرَ اللهُ لَهُ ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ كِتَابِ الْبَعْثِ وَالنُّشُوْرِ.

2362. (40) [2/729-అపరిశోధితం]

అబూ జ'ర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ప్రపం చంలో అల్లాహ్‌కు సాటి కల్పించని స్థితిలో అల్లాహ్ (త) ను కలిస్తే, అతనిపై కొండంత పాపాలున్నా అల్లాహ్ (త) అతన్ని క్షమించి వేస్తాడు. (బైహఖీ-బ'అస్ వన్నుషూర్)

٢٣٦٣ - [ ٤١ ] ( لم تتم دراسته ) (٧٣٠/٢)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلتَّائِبُ مِنَ الذَّنْبِ كَمَنْ لَا ذَنْبَ لَهُ". رَوَاهُ ابْنُ مَاجَهُ وَالْبَيْهَقِيُّ فِيْ شُعَبِ الْإِيْمَانِ. وَقَالَ تَفَرَّدَ بِهِ النَّهْرَانِيْ وَهُوَ مَجْهُوْلٌ. وَفِيْ شَرْحِ السُّنَّةِ رَوِي عَنْهُ مَوْقُوْفًا قَالَ: النَّدَمُ تَوْبَةٌ وَالتَّائِبُ كَمَنْ لَا ذَنْبَ لَهُ.

2363. (41) [2/730-అపరిశోధితం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, పాపాల పట్ల పశ్చాత్తాపం చెందేవాడు పాపం చేయని వాడితో సమానం. (ఇబ్నె మాజహ్, బైహఖీ-షుఅబిల్ ఈమాన్)

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ గారి మరో కథనం ఇలా ఉంది, 'పాపాలపట్ల చింతించడమేపశ్చాత్తాపం.' పాపాల పట్ల పశ్చాత్తాపం చెందినవాడు పాపం చేయనివాడితో సమానం. (షర్'హ్ సున్నహ్ / సహచరుని ప్రోక్తం)